DATE: 23-08-2022 RNI NO : TELTEL/2021/81092

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3 సంచిక(Issue) : 124

పేజీలు - 08 వెల: రూ 5/-

prajamantalu.com

మంగళవారం 23 ఆగస్టు, 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



ద్రవ్యోల్బణం, నిరుద్యోగంపై మాట్లాడండి
కేంద్రాన్ని నిలదీసిన ఆప్ చీఫ్ కేజ్రీవాల్

5లో



కేసీఆర్ కుటుంబానికి ఈడీ విచారణ తప్పదు
కవిత బండారం కూడా విచారణలో బయటపడుతుంది

5లో



# పేదల ఆశలు నెరవేరలేదు

- దేశాన్ని ఉన్మాద స్థితిలోకి నెట్టేసే ప్రయత్నాలు
- మేధావులు కరదీపికలుగామారి ఎదిరించాలి
- స్వతంత్ర భారత స్ఫూర్తి నేటి తరానికి తెలియాలి
- అందుకే వజ్రోత్సవాల నిర్వహణ
- ఎల్బీ స్టేడియంలో ముగింపు ఉత్సవాల్లో సీఎం కేసీఆర్
- పలువురు ప్రముఖులను సత్కరించి జ్ఞాపికలు అందచేత

హైదరాబాద్,ఆగస్ట్22: స్వాతంత్ర్యం సిద్ధించి 75 ఏండ్లు పూర్తయినప్పటికీ.. పేదల ఆశలు నెరవేరలేదు.. అనేక వర్గాల ప్రజలు తమకు స్వతంత్ర ఫలాలు సంపూర్ణంగా అందట్లేదనే ఆవేదన మనకు కనబడుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. వాటన్నింటిని విస్మరించి ఈ దేశాన్ని ఉన్మాద స్థితిలోకి నెట్టివేసేందుకు కుటిల ప్రయత్నాలు జరగడాన్ని మనమంతా చూస్తున్నామని అన్నారు. మౌనం వహించడం సరికాదని, అర్థమైన తర్వాత కూడా అర్థం కానట్టు ప్రవర్తించడం మేధావుల లక్షణం కాదన్నారు. ధీరోదాత్తులు, మేధావులు, వైతాళికులు కరదీపికలుగా మారి ఏ సమాజాన్ని అయితే సక్రమమైన మార్గంలో నడిపిస్తారో ఆ సమాజం గొప్పగా పురోగమించే అవకాశం ఉంటుందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మన దేశంలో మన రాష్ట్రానిది

## ఘనంగా ముగిసిన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

- ఎల్బీ స్టేడియంలో జెండా ఆవిష్కరించిన సీఎం కేసీఆర్
- ఆకట్టుకున్న వార్సి బ్రదర్స్ ఖవ్వాలి
- ఉర్రూతలూగించిన శంకర్ మహదేవన్ గానం



# అర్థరహితమైన కపట నాటకాలు

## కేసీఆర్ రైతువ్యతిరేకి అనడం జోక్

- నల్ల చట్టాలను తెచ్చి క్షమాపణలు కోరింది ఎవరు?
- రైతుబంధును కాపీ కొట్టింది ఎవరు?
- అమిత్ షా వ్యాఖ్యలపై మండిపాటు
- దేశాభివృద్ధికి శ్రీవిలు లక్ష్యం కావాలి
- శ్రీడీల వల్ల నాశనం తప్పదని కేటీఆర్ ట్వీట్



హైదరాబాద్,ఆగస్ట్22: కేంద్ర హోం శాఖ మంత్రి, భాజపా అగ్రనేత అమిత్‌షాను ఉద్దేశిస్తూ ట్విటర్ వేదికగా మంత్రి కేటీఆర్ విమర్శలు సంధించారు. సీఎం కేసీఆర్ రైతు వ్యతిరేకి అన్న షాపై తీవ్రంగా మండిపడ్డారు. అమిత్‌షా కేసీఆర్‌ను రైతు వ్యతిరేకి అనడం ఈ శతాబ్దపు జోక్ అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధును కాఫీకొట్టి ప్రధానమంత్రి కిసాన్ యోజన పేరిట ప్రవేశపెట్టారని ట్వీట్ చేశారు.

రైతు వ్యతిరేక నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి 700 మంది రైతుల ప్రాణాలను బలిగొన్న తర్వాత.. దేశ రైతాంగం తీవ్ర వ్యతిరేకత వల్ల క్షమాపణ చెప్పిన వారెవరని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి

# బట్టకాల్చి మీదేస్తున్న బిజెపి నేతలు

- సీఎం కేసీఆర్ కూతురుగా బద్నాంచేసే కుట్ర
- ఢిల్లీ లిక్కర్ స్కామ్‌తో సంబంధం లేదు
- ఎలాంటి దర్యాప్తు చేసుకున్నా అభ్యంతరం లేదు
- కేంద్రాన్ని విమర్శిస్తూనే ఉంటామని హెచ్చరిక
- మీడియాతో ఘాటుగా స్పందించిన ఎమ్మెల్సీ కవిత
- బిజెపి నేతలపై కోర్టుకెక్కే ఆలోచనలో కవిత



రంగారెడ్డి,ఆగస్ట్22: బట్టకాల్చిమీద వేయడం బీజేపీ పని అంటూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఇది ఆరోగ్యకర పరిణామం కాదన్నారు. దేశవ్యాప్తంగా కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని కల్వకుంట్ల కవిత విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఎలిమనేడులో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నాలుగు రోజులుగా సహస్ర చండీయాగం నిర్వహిస్తున్నారు.

## లిక్కర్ స్కామ్‌లో కవిత పాత్రను బయటపెట్టాలి

- తెలంగాణను దోచుకోవడానికే కేసీఆర్ పార్టీ
- యువతను రెచ్చగొట్టి కోట్లు కొల్లగొట్టారు
- లిక్కర్ స్కామ్‌పై వెంటనే విచారణ చేయించాలి
- కవితకు వందల కోట్లు ఎలా వచ్చాయో చెప్పాలి
- కాంగ్రెస్ నేత మధుయాష్కీ డిమాండ్



హైదరాబాద్,ఆగస్ట్22: లిక్కర్ స్కామ్‌లో కవిత పాత్రను బయటపెట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ డిమండ్ చేశారు. కేసీఆర్ వెంటనే కవితను బర్తరఫ్ చేయాలని సూచించారు. కవితకు ఆదాయ మార్గాలు లేకుండా వందల కోట్లు ఎలా వచ్చాయన్నారు. మహిళగా ఉండి లిక్కర్ వ్యాపారంలోకి వెళ్లడానికి సిగ్గుగా లేదా అని ఆయన ప్రశ్నించారు. కేంద్రం వెంటనే కేసీఆర్ కుటుంబీకులపై ఈడీ, సీబీఐ

## ఎన్టీపీసి వద్ద ఉద్రిక్తత

### కార్మికులను అడ్డుకోవడంతో పాటు లాఠీఛార్జ్

కరీంనగర్,అగస్టు22: రామగుండం ఎన్టీపీసీలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఒప్పంద పక్రియ ముగుస్తున్న తరుణంలో పాతడిమాండ్లపై యాజమాన్యంతో చర్చించేందుకు ఒప్పంద కార్మికులు యత్నించారు. అక్కడకి వెళ్తున్న వారిని సీఐఎస్ఎఫ్ సిబ్బంది అడ్డుకోవడంతో పెద్దఎత్తున ఘర్షణ చోటుచేసుకుంది.


## నేడు ఇంటర్ విద్యాస్థంస్థల బంద్

హైదరాబాద్,ఆగస్ట్22: ప్రభుత్వ వైఖరికి నిరసనగా నేడు ఇంటర్ విద్యాసంస్థల బంద్ కు పిలుపునిస్తున్నామని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఇంటర్ విద్యలో కార్పొరేట్ కళాశాలలను ప్రభుత్వ నియంత్రించడం లేదంటూ కార్పొరేట్ విద్యాసంస్థల ముందు ఏబీవీపీ ఆందోళనకు పిలుపునిచ్చింది.

నారాయణగూడ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల



## ప్రజానాడి





# రేవంత్‌రెడ్డితో వేదిక పంచుకోలేను

- సమాచారం ఇవ్వకుండా రేవంత్ కార్యక్రమాలు
- రేవంత్ రెడ్డి నన్ను అవమాన పరుస్తున్నారు
- సోనియాగాంధీకి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లేఖ
- సోనియాగాంధీతో భేటీకి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డుమ్మా



హైదరాబాద్,ఆగస్ట్22: తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు, మునుగోడు ఉప ఎన్నికపై కాంగ్రెస్ అధిష్టానం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే నేడు తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీ రావాలంటూ కాంగ్రెస్ అధిష్టానం నుంచి ప్రియాంక గాంధీ సమాచారం ఇవ్వడంతో.. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లారు. అయితే.. ఈ సమావేశానికి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాంత్రం హాజరుకాలేదు.

# లిక్కర్ స్కామ్‌ను డైవర్ట్ చేసే కుట్ర

- అమిత్ షాకు చెప్పులు తీసిస్తే తప్పేముంది
- ఆయన ఓ పెద్దమనిషి.. అందుకే అలా చేశా
- మీడియాతో బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్



హైదరాబాద్,ఆగస్ట్22: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పెద్దమనిషి.. ఆయనకు చెప్పులు తీసిస్తే తప్పేముందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. దీనిని పెద్దగా చిత్రీకరిస్తూ తెలంగాణ ఆత్మగౌరవం అంటూ పెద్దపెద్ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. నిజానికి లిక్కర్ ఇష్యూను డైవర్ట్ చేసేందుకే షాకు చెప్పులు ఇచ్చింది ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్ లో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న బీజేపీ కార్యకర్తలపై పోలీసులు, ఎంఐఎం గూండాలు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# పేదల ఆశలు నెరవేరలేదు

ఒక ప్రత్యేకమైన స్థానం. స్వతంత్ర భారత స్ఫూర్తిని ఈ తరం పిల్లలకు, యువకులకు తెలియని వారికి విస్తృతంగా తెలియపరచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టామని సీఎం తెలిపారు. అన్నింటిని మించి ప్రారంభోత్సవ కార్యక్రమంలో తాను చెప్పినట్లు విశ్వజనీనమైన సిద్దాంతాన్ని, అహింసా వాదాన్ని, ఎంతటి శక్తిశాలులైనా సరే శాంతియుత ఉద్యమాలతో జయించొచ్చని ప్రపంచ మానవాళికి సందేశం ఇచ్చిన మహ్మాత్ముడు పుట్టిన గడ్డ మన భారతావని అని అన్నారు. అటువంటి దేశంలో గాంధీ గురించి, ఆయన ఆచరణ గురించి, స్వాతంత్ర్య పోరాటంలో ఉజ్వలంగా వారు నిర్వహించిన పాత్ర గురించి ఈతరం పిల్లలకు తెలియాల్సిన అవసరం ఉందని కేసీఆర్ స్పష్టం చేశారు. ప్రాణ, ఆస్తి త్యాగాలు, అమూల్యమైన జీవితాలు త్యాగం చేస్తే, ఎన్నో బలిదానాలు చేస్తే ఈ స్వాతంత్ర్యం వచ్చింది. స్వేచ్ఛా భారతంలో స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నాం. 75 ఏండ్లుగా జరుగుతున్న విషయాలను మరోసారి సింహావలోకనం చేసుకోని ముందుకు పురోగమించా ల్సినటువంటి పద్ధతులను ఆలోచించుకోవాల్సిన అవసరం అందరికీ ఉంది. ఈ దేశాన్ని స్వేచ్ఛా వాయువులతో ఉండే విధంగా.. స్వతంత్ర దేశంగా మార్చేందుకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారు. వారందరికీ శిరసు వంచి వినమ్రపూర్వకంగా జోహార్లు అర్పిస్తున్నాను. ఘన నివాళు లర్పిస్తున్నానని కేసీఆర్ పేర్కొన్నారు. పేదల ఆశలు నెరవేరడటం లేదు. అడుగు వర్గాల ప్రజల్లో ఆక్రోశం ఇంకా వినిపిస్తుంది. అనేక వర్గాల ప్రజలు తమకు స్వతంత్ర ఫలాలు సంపూర్ణంగా అందట్లేదని ఆవేదన మనకు కనబడుతుందని కేసీఆర్ తెలిపారు. అద్భుతమైన ప్రకృతి సంపదతో, ఖనిజ సంపదతో యుశక్తితో, మానవసంపత్తితో ఉన్న ఈ దేశం పురోగమించడం లేదు. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ఉజ్వలమైన రీతిలో ఈ దేశాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉంది. ఈ క్రమంలోనే ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించుకున్నాం. గ్రామాల్లో, పట్టణాల్లో స్వతంత్ర ఉద్యమంపై చర్చ జరిగిందని కేసీఆర్ పేర్కొన్నారు. సామూహిక జాతీయ గీతాలాపన చేయాలంటే సుమారు కోటి మంది పాల్గొన్నారు. ఏకకాలంలో ఆలపించడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని సీఎం పేర్కొన్నారు. మహాత్ముడు విశ్వమానవుడు. కొందరు అల్పులు నీచంగా మాట్లాడుతున్నారు. ఆయన గొప్పతనాన్ని యూఎన్‌వో ప్రశంసించింది. అంతర్జాతీయంగా ఏ దేశానికి వెళ్లిన ఇండియా అంటే యూ ఆర్ గ్రేట్ అని పొగడ్తల వర్షం కురిపిస్తుంటూరు. గాంధీ గారి జీవిత విశేషాలు, విగ్రహాలు.. విదేశాల్లో ఉన్నాయంటే భారతదేశానికి గర్వకారణం అని చెప్పారు. గాంధీ సినిమాను 22 లక్షల మంది పిల్లలు చూశారంటే 10 శాతం మందికి స్ఫూర్తి కలిగిన





కూడా ఈ దేశం బాగా పురోగమించడానికి వారి శక్తిసామర్థ్యాలు వినియోగిస్తున్నారని నమ్ముతున్నాను. ఇటువంటి స్ఫూర్తి ముందు కూడా కొనసాగాలి. గాంధీ మార్గంలో దేశం పురోగమించాలి. అహింసా సిద్దాంతాన్ని ఉపయోగించుకొని తెలంగాణ సాధించాం. ఏ విధంగా పురోగమిస్తున్నామో మనకు తెలుసు. చాలా గొప్పగా కార్యక్రమాలు నిర్వహించిన అందరికీ, అలరించిన కళాకారులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన కేశవరావు కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. తరవాత అయన పలువురిని సన్మానించి శాలువా కప్పి జ్ఞాపికలు అందచేశారు. కేశవరావు కమిటీ స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్రంలో వివిధ రకాల కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిందని కేసీఆర్ అభినందించారు. ఈ సందర్భంగా సురవరం ప్రతాప రెడ్డి వారసుడు సురవరం అనిల్ కుమార్ రెడ్డి, భాగ్యరెడ్డి వర్మ వారసుడు అజయ్ గౌతమ్, కొమరం భీం వారసుడు కుమరం సోనేరావు, కల్నల్ సంతోష్ బాబు తండ్రి బిక్కుమళ్ల ఉపేందర్, వనజీవి రామయ్య, రావెళ్ల వెంకట్రామారావు తనయుడు రావెళ్ల మాధవరావు, బాక్సర్ నిఖత్ జరీన్, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ ఆకుల శ్రీజ, బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్, సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ తదితరులను కేసీఆర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, సిఎస్ సోమేశ్, డిజిపి మహేందర్ రెడ్డి, కెవి రమణాచారి, కేశవరావు, దేశిపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు

- ఎల్బీ స్టేడియంలో జెండా ఆవిష్కరించిన సీఎం కేసీఆర్
- ఆకట్టుకున్న వార్సి బ్రదర్స్ ఖవ్వాలి
- ఉర్రూతలూగించిన శంకర్ మహదేవన్ గానం

హైదరాబాద్,ఆగస్ట్22: భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ముగింపు వేడుకలు ఎల్‌బీ స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వేడుకలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హాజరయ్యారు. స్టేడియం వద్దకు వచ్చిన సీఎంకు ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. స్టేడియంలో మొదట మహాత్మా గాంధీకి సీఎం కెసిఆర్ నివాళు



లర్పించారు.

అనంతరం జాతీయ జెండాను ఎగురవేసి, జెండావందనం చేశారు. దేశానికి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ నెల 8 నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఆదివారంతో వేడుకలు ముగియనుండగా.. పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. ముగింపు వేడుకలకు రాష్ట్రం నలమూలల నుంచి ప్రజాప్రతినిధులు తరలివచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా వార్సి బ్రదర్స్ నిర్వహించిన ఖవాలి అందరిని మైమరిపించింది. వారి గానానికి అందరూ మంత్ర ముగ్ధులయ్యారు. ఈ వేడుకలను సీఎం కేసీఆర్‌తో పాటు పలువురు ప్రముఖులు ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారు. వార్సి బ్రదర్స్ ప్రఖ్యాతమైన ఖవాలి కళాకారులు. 2014లో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు అందుకున్నారు. ఇప్పుడు ఆ ఉర్దూ సుగంధాన్ని పంచబోతున్నారు. ఇరానీ చాయ్‌లో బన్ మస్కతి అద్దుకొని తిన్నట్లు కవాలిని ఆస్వాదిద్దామని ప్రముఖ కవి, గాయకుడు, రచయిత దేశపతి శ్రీనివాస్ సభకు తెలియజేశారు. ఇకపోతే స్వరశిఖరం.. భారత బాలీవుడ్ సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ తన గానంతో తుపాను సృష్టించారు. ఎల్బీ స్టేడియంలో వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో శంకర్ మహాదేవన్ తన గాత్రంతో అందర్నీ మైమరిపించారు. గణనాయ కాయ పాటతో తన కార్యక్రమాన్ని శంకర్ మహదేవన్ ప్రారంభించారు. ఎవరి పేరు చెబితే యావత్ భారతం సముద్ర తరంగమై ఉప్పొంగుతుందో.. ఎవరి పేరు చెబితే ఒక అద్భుతమైన గానం మన హృదయాల్లో ఆవహిస్తుందో.. ఎవరి పేరు చెబితే యువకులు ఆశ్వాల్లాగా పరుగెడుతారో.. అటువంటి ఓ స్వర మాంత్రికుడు, స్వరగిరి శిఖరం, ముంబై దగ్గరుండే చెంబూరులో జన్మించి, ఐదో ఏట నుంచే సంగీతాన్ని అభ్యసించడం మొదలుపెట్టాడు.

ఆయన కర్ణాటక సంగీతంలో విద్వాంసులు. హిందుస్తానీ సంగీతంలో విద్వాంసులు. పాశ్చాత్య సంగీత కళలన్నీ అవపోసన పట్టాడు. 1988లో బ్రీత్‌లెస్ సాంగ్ పాడి ఓ కొత్త ఒరవడిని సృష్టించాడు. అది ఒక మహోన్నతమైనటువంటి సంగీత తుపానుగా భారతాన్ని చుట్టుముట్టింది. ఆయనే శంకర్ మహదేవన్ అంటూ దేశపతి శ్రీనివాస్ సభకు పరిచయం చేశారు. ఆయన గానంతో అందర్నీ మైమరిపించారు. పద్మశ్రీ పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం అందించింది.

# లిక్కర్ స్కామ్‌ను డైవర్ట్ చేసే కుట్ర

ప్రస్తుత పరిస్థితుల్లో హైదరాబాద్‌లో ఎవరూ వ్యాపారాలు చేసుకునే పరిస్థితి లేదన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన బిజినెస్ మెన్లు ఇక్కడ వ్యాపారాలు చేయాలంటే భయపడుతున్నారన్నారు. ఒకవేళ బిజినెస్ చేస్తే కేసీఆర్ కుటుంబానికి వాటాలు, కమిషన్లు ఇవ్వాల్సి వస్తుందన్నారు.

సీఎం కేసీఆర్ ది మేకపోతు గాంభీర్యం అని ..టీఆర్ఎస్ ప్రభుత్వానికి చమరగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ముమ్మాటికి సీఎం కేసీఆర్ ప్రమేయం ఉందని బండి సంజయ్ ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులపై ఆరోపణలు వస్తున్నాయన్నారు. పంజాబ్‌లో లిక్కర్ సిండికేట్ చేసేందుకు కేసీఆర్ ఆ రాష్ట్రానికి వెళ్లినట్టుగా అనుమానం వస్తుందన్నారు. ఢిల్లీ ఒబేరాయ్ హోటల్‌లో ఏం జరిగిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు లిక్కర్ మాఫియాకు సంబంధించిన వ్యక్తులను కలిశారా లేదా అని ప్రశ్నించారు. లిక్కర్ మాఫియా ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వెళ్లింది నిజం కాదా అని నిలదీశారు. లిక్కర్ మాఫియాలో కాంగ్రెస్ వ్యక్తుల కూడా ఉన్నట్లు తెలుస్తోందన్నారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసే లిక్కర్ దందా చేస్తున్నారన్నారు. లిక్కర్ స్కాంపై సమగ్ర విచారణ జరిపితే నిజాలు బయటపడతాయన్నారు. లిక్కర్ మాఫియాతో కేసీఆర్ కుటుంబ సభ్యులకు బినామీలు అయినా రామచంద్ర పిళ్ళై, శరత్, సృజన్ రెడ్డి, అభిషేక్ లతో సంబంధాలు ఉన్నాయా లేవా అని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ విషయంపై స్పందించేందుకు మంత్రి కేటీఆర్ ఎక్కడికి పోయారని..ఆయన ఎందుకు ట్వీట్ చేయలేదన్నారు. దీనిపై తప్పించుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు.

# అర్ధరహితమైన కపట నాటకాలు

పంటల బీమా పథకంలో చేరలేదని కేసీఆర్‌ను విమర్శిస్తున్న అమిత్‌షా, మరి గుజరాత్ ప్రభుత్వం అదే పథకాన్ని ఎందుకు తిరస్కరించిందో చెప్పాలని ప్రశ్నించారు. ఆ పథకం నుంచి ఎందుకు వైదొలిగిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తమ సొంత రాష్ట్రం గుజరాత్‌లో రైతాంగానికి ఎలాంటి ప్రయోజనం కలిగించని ఆ పథకం తెలంగాణ రాష్ట్రానికి ఏ విధంగా లబ్ది చేకూరుస్తుందో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా... అర్థరహితమైన కపట నాటకాలు వదిలిపెట్టాలని అమిత్‌షాకు కేటీఆర్ సూచించారు. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే మూడు 'ఐ'లు కావాలన్నారు. మూడు 'డీ'ల వల్ల ప్రస్తుతం మన దేశ ఆర్థిక వ్యవస్థ విఫలమవుతోందని మండిపడ్డారు. కలిసికట్టుగా కృషి చేస్తే.. సరికొత్త ఆవిష్కరణలు ( ఇన్నోవేషన్) , మౌలిక సదుపాయాలు (ఇన్ ఫ్రాస్ట్రక్చర్), సమ్మిళిత వృద్ధి (ఇంక్లూసివ్ గ్రోత్)ని దేశం సాధిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. విభజన వాదం (డివిజన్), ఎగతాళి (డెరిషన్), వాగ్దాటి (డెమగోగేరీ)పై అత్యున్నత నాయకత్వం దృష్టిపెడితే.. దేశం విఫలమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కారణాల వల్లే మన దేశ జీడీపీ విలువ పెరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1987 సంవత్సరం నాటికి చైనా, భారత్ ల జీడీపీ విలువ దాదాపు సరి సమాన స్థాయిలో.. చెరో 470 బిలియన్ డాలర్లుగా ఉంది. 2022 సంవత్సరం వచ్చేసరికి లెక్కలు పూర్తిగా మారిపోయాయి. ఈ ఏడాది చైనా జీడీపీ విలువ 16 ట్రిలియన్ డాలర్లు కాగా, భారత జీడీపీ విలువ 3.1 ట్రిలియన్ డాలర్లు మాత్రమే' అని కేటీఆర్ పేర్కొన్నారు. జీడీపీ విలువల గణాంకాలతో నాయిని అనురాగ్ రెడ్డి అనే వ్యక్తి షేర్ చేసిన పోస్ట్ ను .. కేటీఆర్ తన ట్వీట్ కు ట్యాగ్ చేశారు.

## లిక్కర్ స్కామ్‌లో కవిత పాత్రను బయటపెట్టాలి

దర్యాప్తు చేయించాలన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేసీఆర్ పాత్ర పైనా దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జాగృతి పేరుతో కోట్ల రూపాయలు కొల్లగొట్టారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ముసుగులో ప్రజల ఆకాంక్షలను అడ్డుపెట్టుకుని



కల్వకుంట్ల కుటుంబం ఒక్కటే లబ్ది పొందిందని కాంగ్రెస్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. ప్రజలు, యువకులను రెచ్చగొట్టి తెలంగాణ సంపదను దోచుకోవడానికే కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించారన్నారు. ముఖ్యమంత్రి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ తలరాతలు మారతాయని ఆశపడిన నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడారని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాలేదు...అమరవీరుల కుటుంబాలను ఆర్థిక సాయం చేయలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉద్యమ ద్రోహులను పార్టీలో చేర్చుకుని ప్రభుత్వం ఏర్పాటు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రభుత్వం కేజీ టు పీజీ విద్యపై గొప్పలు చెప్పుకోవడమే కానీ ఆచరణలో మాత్రం సాధ్యం కావడం లేదన్నారు. యువతను మత్తుకు బానిసలు చేస్తున్నారన్నారు. హైదరాబాద్ ను విశ్వ నగరంగా మారుస్తామని చెప్పిన కేసీఆర్.. దాన్ని విష నగరంగా మారుస్తున్నారని మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డ 8 ఏండ్లలో 1,35,000 కోట్లు ఆదాయాన్ని లిక్కర్ పేరుతో పెంచుకుందన్నారు.దేశంలో అత్యధిక లిక్కర్ సేల్స్ తెలంగాణ లోనే జరుగుతున్నాయన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం లో ఎమ్మెల్సీ కవిత పాత్ర ఉందని బీజేపీ ఎంపీ పర్వేశ్ ఆరోపించారని..గతంలో కవితతో ఆయన కలిసి పనిచేశారన్నారు. కమలనాథుల ఆరోపణల పై కవిత ఎందుకు తప్పుపట్టడం లేదని ప్రశ్నించారు. ఆదాయ మార్గాలు లేకుండా కవితకు వందల కోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ వెంటనే కవితను బర్తరఫ్ చేయాలన్నారు. లిక్కర్ స్కాం లో కవిత పాత్ర ఏంటో ఆధారాలతో సహా బయటపెట్టాలని పర్వేశ్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేసి దర్యాప్తు కు సహకరించాలన్నారు. తెలంగాణ జాగృతి పేరుతొ కోట్ల రూపాయలు కొల్లగొట్టారన్నారు. కేసీఆర్ కుటుంబీకులపై ఈడీ, సీబీఐ దర్యాప్తు చేయాలని సూచించారు. లిక్కర్ స్కాం లో కేసీఆర్ పాత్ర పైనా సిబిఐ, ఈడి దర్యాప్తు చేయాలని..ఆప్ నేతలపై కూడా దర్యాప్తు సంస్థలు దర్యాప్తు చేయాలని సూచించారు. కాళేశ్వరం అవినీతి పై కేంద్రం దర్యాప్తు జరపాలన్నారు. లిక్కర్ స్కాం లో చిక్కుకున్న కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు క్షమించరన్నారు.. రాష్ట్రం రాక ముందు కేసీఆర్ కుటుంబం ఆస్తి ఎంత ఉంది..ఇప్పుడు ఎంత ఉందో చెప్పాలన్నారు. సోనియాగాంధీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే తెలంగాణ ఏర్పడిందన్నారు.రాష్ట్ర అధికారులు టిఆర్ఎస్ తొత్తులుగా పనిచేస్తున్నారని..దర్యాప్తు పారదర్శకంగా జరగడం లేదన్నారు.కేంద్ర దర్యాప్తు సంస్థల ఆధ్వర్యంలో లిక్కర్ స్కాం పై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ పై దర్యాప్తు కేంద్రం ఎందుకు ఆలస్యం చేస్తుందని..బిజెపి టిఆర్ఎస్ కుమ్మక్కు అయ్యాయి కాబట్టే ఆలస్యం జరుగుతుందన్న అనుమానం కలుగుతోందన్నారు. రాష్ట్ర బీజేపీ నాయకత్వం కవితపై దర్యాప్తుకు డిమాండ్ చేయాలన్నారు. దర్యాప్తు ఆలస్యం జరిగితే ఆధారాలు మాయం చేయడం లో కవిత దిట్ట అన్నారు. టానిక్ ల పేరుతో సంతోష్ మద్యం దుకాణాలు నిర్వహిస్తున్నరని..2014లో కవిత ఆదాయం ఎంత ఇప్పుడు ఎంత ఆదాయం ఉందో విచారణలో బయటపడతాయన్నారు.సీబీఐ ఈడి వెంటనే దాడులు చేస్తే కవిత అక్రమ ఆస్తులు ,లిక్కర్ స్కాం బయటపడుతుందన్నారు.

# రేవంత్‌రెడ్డితో వేదిక పంచుకోలేను



అంతేకాకుండా.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తాత్కాలిక అధ్యక్షురాలు సోనియాగాంధీకి లేఖ పంపించారు. ఆ లేఖలో ప్రియాంక గాంధీ తో సమావేశానికి హాజరుకాకపోవడంపై వివరణ ఇచ్చారు వెంకట్‌రెడ్డి. అంతేకాకుండా.. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి.. తనను అవమాన పరుస్తున్నారంటూ లేఖలో ప్రస్తావించారు. తన అనుచరులతో అవమానకరంగా మాట్లాడించడంతో పాటు.. ఎలాంటి సమాచారం లేకుండా కార్యక్రమాలు చేస్తున్నారంటూ వివరించారు. చండూరు లో మీటింగ్, చెరుకు సుధాకర్ జాయినింగ్స్ అంశాల ప్రస్తావించిన వెంకట్‌రెడ్డి.. తన కుటుంబం పై చేసిన కామెంట్స్ ను తెలిపారు. రేవంత్ రెడ్డి తో వేదిక పంచుకోలేనంటూ తేల్చి చెప్పేశారు. రేవంత్ రెడ్డి కారణంగా తెలంగాణ కాంగ్రెస్ భూస్థాపితమయ్యే అవకాశాలున్నాయని, మరోసారి సీనియర్ నాయకుల సలహాలు తీసుకొని కొత్త పీసీసీని నియమించాలని ఆయన కోరారు. సాయంత్రం సీల్డ్ కవర్ లో పెట్టి సోనియా గాంధీ కార్యాలయం లో వెంకట్ రెడ్డి ఈ లేఖను అందజేశారు.

మునుగోడు ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, అభ్యర్థి ఎంపికపై కసరత్తు వంటి అంశాల అజెండాగా జరిగిన కీలక సమావేశానికి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి డుమ్మా కొట్టారు. ఈ సమావేశానికి రావాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశించినప్పటికీ.. ఆయన సాయంత్రం హైదరాబాద్కు పయనమయ్యారని తెలుస్తోంది. సోనియాగాంధీ నివాసంలో ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ సమావేశానికి రేవంత్ రెడ్డి, ఉత్తమ్, మధుయాష్కీ, శ్రీధర్ బాబు, జీవన్ రెడ్డి వంటి నేతలు హాజరయ్యారు. అయితే ఉదయం వరకు ఢిల్లీలోనూ ఉన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ భేటీకి రాకపోవడంపై కాంగ్రెస్ హైకమాండ్ సీరియస్‌గా ఉన్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న కీలక సమావేశాలకు దూరంగా ఉంటున్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సహా పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్‌ను టార్గెట్ చేస్తున్నారు.తనకు పార్టీలో అవమానాలు జరుగుతున్నాయని పదే పదే ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే మునుగోడు ఉప ఎన్నికల ప్రచారానికి తాను దూరంగా ఉంటానని ప్రకటించారు. మునుగోడు ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ హైకమాండ్.. ఇక్కడ పార్టీ కచ్చితంగా గెలవాలని పార్టీ నేతలకు సూచించేందుకు ఈ కీలక భేటీ ఏర్పాటు చేసింది. ఈ భేటీలోనే మునుగోడులో ఎవరెవరికి ఏయే బాధ్యతలు అప్పగించడం అనే అంశంపై కూడా నిర్ణయం తీసుకుంటారని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రేవంత్ రెడ్డి మధ్య సఖ్యతను కుదిర్చే ప్రయత్నం కూడా చేయాలని కాంగ్రెస్ హైకమాండ్ భావించింది. అందుకే ఈ భేటీకి హాజరుకావాలని.. ఆయనకు ముందస్తుగానే సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది. అయితే ఈ భేటీ జరగడానికి కొద్ది గంటల ముందే ఆయన ఢిల్లీ నుంచి హైదరాబాద్ తిరుగు ప్రయాణం కావడానికి ఆయన ఈ సమావేశానికి దూరంగా ఉండాలని ముందుగానే నిర్ణయించుకున్నారనే చర్చ జరుగుతోంది. మరోవైపు ఆయన తీరు పట్ల కాంగ్రెస్ హైకమాండ్ కూడా సీరియస్‌గా ఉందని ఊహాగానాలు జోరందుకున్నాయి. దీంతో రాబోయే రోజుల్లో ఈ వ్యవహారం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందో అనే చర్చ మొదలైంది. అయితే మునుగోడు ఉప ఎన్నికలు పూర్తయ్యేవరకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకునే పరిస్థితి ఉండకపోవచ్చనే వాదనలు కూడా ఉన్నాయి. మొత్తానికి మునుగోడు ఉప ఎన్నికల్లో గెలుపు కోసం వ్యూహరచన చేసుకుంటున్న కాంగ్రెస్ నాయకత్వానికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యవహారం తలనొప్పిగా మారినట్టు కనిపిస్తోంది.

## మిర్యాలగూడ పోస్టాఫీస్ వద్ద ఉద్రిక్తత

మిర్యాలగూడ,అగస్టు22: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పోస్ట్ ఆఫీస్ దగ్గర ఉద్రిక్త ఏర్పడింది. వృద్దాప్య పెన్షన్లు సరైన సమయంలో ఇవ్వడం లేదని వృద్దులంతా ఆందోళనకు దిగారు. దీంతో పోస్ట్ ఆఫీస్ దగ్గర రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ప్రతినెలా పోస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ ఇబ్బందిపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో పెన్షన్లు ఇవ్వాలని వృద్దులు డిమాండ్ చేశారు. కడుపులో మండి ఆకలై అడుగుతున్నాం.. ఎవరూ పట్టించుకుంటలేరు.. ఎమ్మెల్యే దగ్గరకి.. అధికారుల దగ్గరికి పోయినా ప్రయోజనం లేదు.. గంటల తరబడి వేచి ఉన్న వృద్ధులు స్పృహ తప్పి పడిపోతున్నారు.. కొంత మంది అనారోగ్యంతో బాధపడుతూ నానా కష్టాలు పడుతుంటే చాలా బాధగా ఉంది..సగం మందికి..ఇచ్చి మళ్లీ రాపొండి అని అంటున్నారు.. సాయంత్రం వరకు ఉన్నా ఇవ్వడం లేదు.. మళ్లీ రేపు రావాల్నా.. ?.. ఇదేమి న్యాయం.. అంటూ పెన్షన్ దారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎన్టీపీసి వద్ద ఉద్రిక్తత

ఈ ఆగస్టుతో ఒప్పంద పక్రియ ముగుస్తున్న తరుణంలో పాతడిమాండ్లపై యాజమాన్యం తో చర్చించేందుకు ఒప్పంద కార్మికులు యత్నించారు. అక్కడకి వెళు న్న వారిని సిబ్బంది అడ్డుకోగా ఒప్పంద కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సీఐఎస్ఎఫ్, ఒప్పంద కార్మికుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. వారిని చెదరగొట్టేందుకు భద్రతాసిబ్బంది లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో 10 మందికి గాయాలయ్యాయి. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న స్థానిక పోలీసులు.. ఒప్పంద కార్మికులను అదుపుచేసే ప్రయత్నం చేశారు. ఎన్టీపీసీ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. నాలుగు సంవత్సరాల నుంచి అగ్రిమెంట్‌లో ఉన్న డిమాండ్ల పరిష్కారం కోసం మేం ధర్నా నిర్వహిస్తున్నాం. ఇంతలోనే సీఐఎస్?ఎఫ్ పోలీసులు వచ్చి మాపై దాడి చేశారు. యాజమాన్యం చర్చించాల్సిన పద్ధతి ఇదేనా. వెంటనే మాపై దాడి చేసిన అధికారిని సస్పెండ్ చేయాలి. న్యాయమైన మా డిమాండ్లను పరిష్కరించాలి. యాజమాన్యం మాతో చర్చలు జరపాలని కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది.

## నేడు ఇంటర్ విద్యాస్థంస్థల బంద్

ముందు ఏబీవీపీ నాయకులు ధర్నా చేపట్టారు. కార్పొరేట్ విద్యాసంస్థలపై ఇంటర్ బోర్డ్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు.ఒకే పేరుతో వందల బ్రాంచ్ లు నిర్వహిస్తున్న నారాయణ, శ్రీ చైతన్య సహా ఇతర కార్పొరేట్ కళాశాలలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తున్న,అనుమతి లేని కళాశాలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగించి ర్యాంక్ లను ప్రచారం చేస్తున్న కళాశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అధిక ఫీజులను నియంత్రించి ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్ విద్యలో కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలు, ఆత్మహత్య లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పేర్కొన్నారు. కార్పొరేటర్ విద్యాసంస్థలను నియంత్రించడంలో విఫలపైన ప్రభుత్వ వైఖరికి నిరసనగా రేపు ఇంటర్ విద్యాసంస్థల బంద్ కు పిలుపు నిచ్చారు. అయితే.. ఆగస్టు 20న హైదరాబాద్ రామాంతపూర్ నారాయణ కాలేజీలో టీసీ కోసం విద్యార్థి నిప్పంటించుకున్న ఘటన నేపథ్యంలో ఇంటర్ బోర్డు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.. విద్యార్థుల సర్టిఫికెట్లు ఏ కారణంతోనూ ఆపొద్దంటూ కాలేజీలను ఆదేశించిన బోర్డు.. కోర్సు పూర్తైన వారికి సర్టిఫికెట్లు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. విద్యార్థులకు కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకపోతే డీఐఈవో లేదా ఇంటర్ బోర్డుకు ఫిర్యాదు చేయాలని సూచించిన విషయం తెలిసిందే.

# నర్సాపూర్‌లో అతి పెద్ద ఇనుప పరిశ్రమ

### పురావస్తు చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి

**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** నర్సాపూర్ గ్రామంలో శిలా యుగం నాటి ఇనుమును సంగ్రహించే పరిశ్రమ వెలుగు చూసిందని డిస్కవర్ మాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి తెలిపారు. ఈ విషయాన్ని జనగామ సోమవారం వెల్లడించారు. నర్సాపూర్





గ్రామం తరిగొప్పుల మండలానికి మూడు కిలోమీటర్లు, జనగామ జిల్లా కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలో ఉంది. నర్సాపూర్ గ్రామంలోని ఊరకుంట పై భాగంలో చిట్యాల గడ్డ ఉంది.ఇనుపరాతి నుంచి ఇనుమును సంగ్రహించేటప్పుడు వ్యర్థంగా మిగిలిన రాళ్లను కుప్పగా పోసిన చోటును చిట్యాల గడ్డ అంటారు.సుమారుగా 3 వేల ఏళ్ల కిందటి నుండి ఇనుమును సంగ్రహించడమే కాకుండా, ఇనుమును కరిగించి ముద్దలుగా తయారు చేసి ఎగుమతి చేసేవారని తెలుస్తున్నది. నర్సాపూర్ గ్రామ శివారు ఊర కుంట పై భాగంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో చిట్యాల గడ్డ వ్యాపించి ఉంది. నేటికీ బరువైన పెద్ద పెద్ద చిట్టెపు రాళ్లు ఉన్నాయి. మట్టితో చేసిన గోళాలు, మట్టి పైపులు, లోహం కరిగించిన ఆనవాళ్ళు ఉన్నాయి. దీనిని బట్టి గ్రామంలో పెద్ద ఎత్తున కమ్మరి వాళ్ళు జీవించారని తెలుస్తున్నది.చిట్యాల గడ్డపైనే పాటిగడ్డ ఉంది పాటి మీద కుండ పెంకులు లభిస్తున్నాయి. గుప్తనిధుల త్రవ్వకాలలో అనేక రకాల మట్టి పాత్రలు విసుర్రాళ్ళు బయటపడ్డాయని గ్రామస్తులు తెలిపారు. జనగామ జిల్లా లోని దాదాపుగా అన్ని గ్రామాలలో శిలాయుగం నాటి చారిత్రిక ఆధారాలు వెలుగు చూశాయి. ఈ కారణంగా జనగామ జిల్లాను ఆదిమానవుల జిల్లాగా గుర్తించి పురావస్తు పరిశోధన చేపట్టాలని రత్నాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.



తెలంగాణ ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కు రాష్ట్ర కార్యదర్శిగా ఎడ్ల యాదయ్య ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు శాగ కైలాసం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం జడ్పీఎస్ఎస్ హన్మంత పురం లో హిందీ పండిట్ గా పనిచేస్తున్నారు. గతంలో దేవరుప్పుల మండలం ఎస్సీ, ఎస్టీ టీచర్ల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేశారు.



జనగామ కలెక్టర్ కార్యాలయం నుండి స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా హైద్రాబాద్ లో జరుగుతున్న ముగింపు వేడుకలకు ఆర్టీసీ బస్సులలో జిల్లా నుండి తరలి వెళ్తున ప్రజా ప్రతినిధులు, అధికారులు బస్సులకు జెండా ఊపి ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్.




హైదరాబాద్ లో ఎల్బి స్టేడియంలో జరిగే స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా జిల్లా లోని వివిధ శాఖలకు చెందిన 168 మంది అధికారులు ముగింపు కార్యక్రమంకు బస్ లలో బయలు దేరుతుండగా, 5 బస్ లకు జెండా ఊపి ప్రారంభించిన జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లు బి.ఎస్. లత, మరియు అరుణశ్రీ లు.

# కరీంనగర్ జిల్లాలో సర్వరోగ నివారిణి 'దూద్ బౌలి'

**కరీంనగర్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** బావుల్లో ఎక్కడైనా నీళ్లు నీలం రంగులోనే ఉంటాయి. కానీ, ఇక్కడి బావిలో మాత్రం నీళు .. పాలలా తెల్లగా ఉంటాయి. నీళ్లు పాలలా ఉండటంతో ఈ బావిని పాల బావి అని పిలవడం జరుగుతోంది. అంతేగాక, ఈ పాలలాంటి నీళ్లు తాగితే రోగ బాధలు కూడా ఉండవట.

**ఇంతకీ ఈ బావి ఎక్కడుందో తెలుసా.?**

కరీంనగర్ జిల్లా కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలోని శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో ఈ పురాతన పాల బావి ఉంది. నీళ్లు పాలలా ఉండటంతో నిజాం కాలం నుంచీ దీన్ని దూద్ బౌలీగా పిలుస్తున్నారు. ఈ బావిలోని నీరు సర్వరోగ నివారిణి అని స్థానికులు చెబుతున్నారు. అంతేగాక, వేసవి కాలంలోనూ ఈ బావిలో నీరు ఇంకిపోదట. "పాల బావి నీరు తాగినవారికి కరోనా కూడా సోకలేదు" చుట్టూ పెద్ద గుట్టలు, రాతి గోడల మధ్య ఉన్న ఈ బావిలో పాల వంటి స్వచ్ఛమైన నీళ్లు ఉన్నాయి. ఈ బావిలో నీళ్లు తాగితే ఎలాంటి రోగాలు రావని, వచ్చినవారు తాగితే నయమైపోతాయని స్థానికులు చెబుతున్నారు. అంతేగాక, కరోనా వైరస్ మహమ్మారి ప్రపంచాన్ని భయాందోళనలకు గురి చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ బావిలో నీరు తాగడం వల్ల స్థానికంగా ఉండే గ్రామాల ప్రజలకు కరోనా కూడా సోకలేదట. అందుకే ఈ బావిలో నీరు తాగేందుకు చుట్టూ గ్రామాల ప్రజలు కూడా తరలివస్తుంటారు.

**దూద్ బౌలీ నుంచి నీళ్లు తెప్పించుకుని తాగిన నిజాం నవాబు.....**

కాగా, మొలంగూర్ బావికి పెద్ద చరిత్రే ఉంది. ఈ బావిలో నీటిని నిజాం నవాబు కూడా తాగేవారట. రోజూ గుర్రం మీద నిజాం నవాబుకు ఇక్కడి నుంచి నీళ్లు తీసుకెళ్లేవారట. ఔషధ గుణాలు ఉండటంతో ఈ బావి నీటిని హైదరాబాద్ నగరానికి తెప్పించుకుని నిజాం నవాబు తాగేవారని ఇక్కడి పెద్దలు





చెబుతుంటారు. నల్లాల ద్వారా గ్రామ ప్రజలకు నీరు అందుతున్నప్పటికీ.. చాలా మంది గ్రామస్తులు ఈ బావి నీటిని తాగడం మాత్రం ఆపలేదు. మరోవైపు, ఈ నీటి ప్రత్యేకతను తెలుసుకునేందుకు జలవనరుల సంస్థ కూడా పరిశోధనలు చేపట్టినట్లు సమాచారం. మరోవైపు, ఇక్కడి మొలంగూర్ కోట కూడా పర్యాటకులను ఆకట్టుకునేవిధంగా ఉంటుంది. దీంతో పర్యాటకంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం "పోచమ్మ ఆలయం"

### మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వంశీధర్

**జగిత్యాల ఆగస్టు 22 ( ప్రజామంటలు):** భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతూ కొంగుబంగారంగా లోకమాత పోచమ్మ తల్లి ఆలయం విలసిల్లుతు%శీ%దని జగిత్యాల మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గంధం వంశీధర్, జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురానిపేటలో వెలిసిన లోకమాత పోచమ్మ తల్లి ఆలయం 60 వ వార్షికోత్సవ ఉత్సవాలు ఈనెల 24 న ప్రారంభమయ్యే సందర్భంగా ఆలయకమిటి సభ్యులతో కలిసి ఎంవిఐ వంశీధర్, జగిత్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, జగిత్యాల రూరల్ ఎస్సై అనిల్ లు సొమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈస%శీ%దర్భంగా వంశీధర్, శ్రీనివాస్, అనిల్ లు మాట్లాడుతూ.... పోచమ్మ తల్లి ఎంతో మహిమ గలదని అన్నారు. తనను నమ్ముకున్న భక్తులు, ప్రజలను తల్లిలాగా కాపాడే దేవత పోచమ్మ తల్లి అని చెబుతూ అమ్మదయ ఉంటే అన్నీ ఉన్నట్టేనని పేర్కొన్నారు. ప్రతి ఏటా అమ్మవారికి ఉత్సవాలు జరుపుతున్న ఆలయ కమిటిని అభినందించారు. అమ్మ దయతో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని వేడుకున్నారు. లోక కళ్యాణం కోసం చేసే అమ్మవారి ఉత్సవాళ్ళో పెద్ద ఎత్తున ప్రజలు, భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని వంశీధర్, శ్రీనివాస్, అనిల్ లు సూచించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పక్షాన వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు గాజుల రాజేందర్, జనగామ గంగాధర్, గాజోజి రాజగోపాల్ చారి, రాఘవ చారి, హరి వడ్లురి, తుమ్మన పెల్లి



సుగుణాకర్, సంగని విద్యాసాగర్, అయిల్ల చంద్ర ప్రకాష్, వైద్య బాల మురళీకృష్ణ, శ్యామ్ సుందర్, ఆలయ పూజారి అంగడి మఠం చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించు

కవిత



కలల దారిలో
సుఖాల యోచన
ఎన్ని యుగాలైనా
తీరని కోర్కెల యాచన
ప్రతి మదిలో దాగుంది
ఆ కలల కోట
ఏ దారిలో
ఏ మృత్యువుందో
తెలియని కాసుల వేట
కాలపు వడిలో
కల చెదిరితే
దరికి చేర్చే వెలిగేది
దురాశల సౌధం
వికటిస్తే అలలపై
తేలే దేహాల జాడేది
కండ్లరా చూస్తున్న
ప్రశ్నించరు ఘోరం
మాటలకే రాతలకే
అభ్యుదయ అస్త్రం
నడవడిలో చేతల్లో
నిలువెల్లా స్వార్థం
నిజం నీడలా నీ వెంట
ఆ నీడకు దూరమై
మనిషి చేసే నికృష్టలెన్నో
నాకెందుకు అనుకున్నావా
కర్కశ కాలంతో యుద్ధం చేసే
రోజు నీకు వస్తది ....
గెలుస్తామో ఓడుతామో
ముఖ్యం కాదు..
ప్రశ్నించు...
చరిత్రలో నిలబడతవు ..

రచన
పెట్లోజు సోమేశ్వరాచారి,
వ్యవస్థాపకులు,
కవి హృదయ సాహిత్య వేదిక,
జనగామ.

# బి.ఎస్. రాములు సాహిత్య సమాలోచన పుస్తకావిష్కరణ

**కరీంనగర్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** కరీంనగర్‌లో బి.ఎస్. రాములు సాహిత్య సమాలోచన అనే సెమినార్ పుస్తకంను శతాధిక గ్రంథకర్త డాక్టర్ మలయశ్రీ ఆవిష్కరించారు. ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సురేందర్ రెడ్డి, జిల్లా నాయకులు జోజి రెడ్డి, కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజిరెడ్డి, జర్నలిస్టు సంఘం అధ్యక్షులు వేదిక నలంకరించారు. సాహిత్య అభిమానులు మలయశ్రీ సహచరి 65 ఏళ్ల అనుబంధం గురించి విషాద గీతం అందరినీ కదిలించింది. భారతీ దేవి కి జోహార్లు అంటూ సభికులంతా నివాళి అర్పించారు. ఖైరతాబాద్ డిగ్రీ కాలేజీ నుండి నిదానం కవి నీరజ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సెమినార్ లో ప్రముఖులు బి.ఎస్. రాములు కథలను, నవలలను సాహిత్య వ్యాసాలను పరిశోధన పత్రాలు చక్కగా వివరించాయని వక్తలు పేర్కొన్నారు. నేటి రాజకీయ పరిస్థితులపై సూచనలు చేయాలని కోరడంతో బి ఎస్ రాములు తాను రాసిన బీసీ నోట్ బుక్ గురించి వివరించి చదవాలని కోరడంతో పాటు సిద్దాంత అవగాహన కోసం " బౌద్ధం సోషలిజం మార్క్సిజం అంబేద్కరిజం" పుస్తకాన్ని మలయశ్రీ చేత ఆవిష్కరించి వేదిక పై ఉన్నవారికి బహూకరించారు."బి.ఎస్. రాములు సాహిత్య సమాలోచన " గ్రంథాన్ని సభికులందరికి బహూకరించిన ఈ సభకు జోజిరెడ్డి అధ్యక్షత వహించారు.







రఘునాథపల్లి సెంట్ ఆల్ఫోసెస్ స్కూల్ లో 75వ వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పోకల శివకుమార్. పాల్గొన్న స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, లింగారెడ్డి రాయపరెడ్డి, వార్డు సభ్యులు శాతరాశి నరేష్.

# మెగాస్టార్ చిరంజీవి 67వ జన్మదిన వేడుకలు

**మల్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు) :** జగిత్యాల జిల్లా మల్యాల



మండలం కేంద్రంలో సినీ నటుడు పద్మభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 67వ జన్మదినం సందర్భంగా మల్యాల చిరంజీవి అభిమాన సంగం అధ్యక్షులు దూడం రామాంజనేయులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ.... మేము గత కొన్ని సంవత్సరముల నుండి చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆధిరెడ్డి, మాజీ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, హిమమ్, లక్ష్మణాచారి, హరినాథ్, సాయి, చందు మరియు చిరంజీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధనకు కృషి

### వైస్ ఎంపీపీ ఆవుల సత్యం

**గొల్లపల్లి ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** భారతదేశ స్వాతంత్ర సమరంలో అమరులైన సమరయోధుల ఆశయసాధనకు ప్రతి విద్యార్థి కృషి




చేయాలని గొల్లపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆవుల సత్యం విద్యార్థులకు సూచించారు .అదే వారికి అందించే సరైన నివాళి అని అన్నారు .సోమవారం రోజున స్థానిక గొల్లపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన స్వాతంత్ర దిన వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు .విద్యతో పాటు విద్యార్థులు సామాజిక సేవలో పాల్గొనాలని అన్నారు .క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించి తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషి చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య విద్యార్థులకు సూచించారు .స్వాతంత్ర దిన వజ్రిత్సవాలలో భాగంగా కళాశాలలో పక్షం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల కార్యదర్శి చౌట్ పల్లి తిరుపతి, కళాశాల లెక్చరర్లు రేమిడి మల్లారెడ్డి, తిరుపతి రెడ్డి, ప్రసాద్, తిరుపతి, బాలరాజు, రాజ్ కుమార్, శ్రీనివాస్, నాగలక్ష్మి, రాంప్రసాద్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

**గొల్లపల్లి ఆగస్టు 22 (ప్రజామంటలు):** గొల్లపెల్లి ఆదర్శ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి ని పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి



ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంలో పోటాపోటీగా పాల్గొని ఆద్యాంతం ఆహ్లాదపరిచారు. విద్యార్థులు ఆటలు పాటలు, చప్పట్లు, ఈలలు, గోలలు, విద్యార్థుల కేరింతలతో పాఠశాల పరిసర ప్రదేశాల ప్రతిధ్వనించాయి. అనంతరం ఉట్టి వేడుకల్లో గెలుపొందిన విద్యార్థికి బహుమతి ప్రధానం చేశారు. విజేతగా నిలిచిన విద్యార్థిని వైస్ ప్రిన్సిపల్ కోతం నగేష్ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపల్ నగేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అహంకారం వారి లక్షణంగా మారిందా!

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావ రణం లేకుండా పోతోంది. విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు..మోడీ అహం కారమే ఆయనను పతనం చేస్తుందని మొన్నటి మునుగోడు సభలో సిఎం కెసిఆర్ హెచ్చరించారు. ఎనిమిదే ళ్ళలో దేశానికి ఏమీచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. కానీ కెసిఆర్ గురివింద సామెతలా మాట్లాడారు. మోడీ గురించి వేలు చూపినప్పుడు తనవైపు కూడా జనం చూస్తారని గుర్తించలేదు కాబోలు. మోడీయే కాదు, తెలుగు రాష్ట్రాల సిఎంలు కెసిఆర్, జగన్‌లు కూడా అహంకారంలో తక్కువేమీ తినలేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోసోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు కెసిఆర్ ఈ విషయాలను తనకు తానుగా ప్రశ్నించుకుంటే బాగుండేది. తెలంగాణలో కెసిఆర్‌కు ముందున్న సిఎంలు ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి వారు కూడా ఇంత నిరంకుశంగా పాలించలేదు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ తమ పాలనలో నిరంకుశంగా వ్యవహరించడం తప్ప ఎదుటి పార్టీలను గంజిలో ఈగ తీసినట్లు తీసేస్తూ కుట్ర రాజకీయాలు చేస్తున్నారనడంలో సందేహం లేదు. ప్రజలంటే లెక్కలేదు. డబ్బులంటే లెక్క లేదు. డబ్బుల పందేరం తప్ప వారికి మరోటి తెలియడం లేదు. కేంద్రంతో సహా ఈ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యం అన్నది లేకుండా పోయింది. ప్రతిపక్ష నేతలు కాలు బయటపెడితే అరెస్టులతో బెదిరిస్తున్నారు. దేశరాజధానిలోనే కాదు,తెలుగు రాష్ట్రాల్లో కూడా సమాచా రాన్ని గుప్పిట్లో బిగించడం, మంత్రులు, అధికారులు తమతో ప్రజలకు నేరుగా సంబంధాలు లేకుండా చేస్తున్నారు. సమాచార హక్కు చట్టాన్ని కూడా నీరుకార్చడం ప్రస్తుతం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. వ్యతిరేకంగా కథనాలు రావడానికి ఇష్టపడడం లేదు. అందుకు ప్రధాన కారణం వారి వ్యవహారశైలి తప్ప మరోటి కాదు. పారదర్శకత లేకుండా, ఇష్టారాజ్యంగా, చర్చలకు ఆస్కారం లేకుండా పాలన సాగిస్తున్న ఈ ముగ్గురు నేతలు అహంకారాన్ని నరనరాన జీర్ణించుకున్నారు. ఒంటి స్తంభపు మేడలో నివసిస్తూ ఎవరిని దగ్గరు రాకుండా చేస్తున్నారు. వ్యతి రేకంగా వార్తలు రాసినంత మాత్రాన వారిని బద్ధ శత్రువులుగా పరిగణించడం ఏ ప్రజాస్వామ్యంమో వీరు చెప్పాలి. ఇంతలా అహంకార పూరితంగా ప్రవర్తిస్తున్న నేతలకు ప్రపంచంలో ప్రజలు బుద్ధి చెబుతూనే ఉన్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే దేశం అథఃపాతాళానికి పోతున్నా..ప్రజలు నానా అవస్థలు పడుతు న్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా రాష్ట్రాల్లో గెలిచిన ఊపు మీదున్న మహారాష్ట్రలోనూ పాగా వేసింది. అయితే బీహార్‌లో బోల్తా కొట్టింది. ఈ క్రమంలో ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప సాధించానని అనుకుంటున్నారు. అప్పుడే సంబురపడాల్సిన



పనిలేదు. మరో ఏడాదిన్నరలో ఆ పార్టీ ఏడు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు బిజెపిని గుప్పిట పట్టిన మోడీ తన అహంకాన్ని తగ్గించుకుని ప్రజలకు చేరువ కావాలి. ఈ అసెంబ్లీ ఎన్నికలు 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్ లాంటివి కావడంతో బీజేపీ దక్షతకు అత్యంత కీలకం కానున్నాయి. ఈ ఏడాది చివరలో గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, వచ్చే ఏడాది కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీ లకు ఎన్నికలు జరుగనున్నాయి. గుజరాత్ ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాకు, హిమాచల్ ప్రదేశ్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు సొంత రాష్ట్రాలు కావడంతో ఈ ఎన్నికలు బీజేపీకి అగ్నిపరీక్ష కానున్నాయి. ఎందుకంటే బిజెపి నాయకత్వం అహంకారపూరిత పాలన కారణంగగా ప్రజలు నలిగిపోతు న్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో పరిస్థితులు బీజేపీకి ఏ మాత్రం అనుకూలంగా లేకున్నా 2024లో జరగ బోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుస్తామని సవాల్ విసురుతున్నారు. తొలినాటి ప్రభుత్వాల పనితీరు, ఆ నాటి సమాజంలోని భావాలు, వాటి మధ్య ఘర్షణలు, ఆ నాటి ఆకాంక్షలు ఇవేవీ నేడు కానరావడం లేదు. పుస్తకా లలో చదువుకుంటే తప్ప, పెద్దలు తమ పిల్లలకు చెబితే తప్ప అలనాటి స్ఫూర్తి తెలిసే అవకాశం తక్కువ. 1960, 70 దశకాలలో యువకులుగా, నడివయస్కులుగా ఉన్నవారి విషయం వేరు. ఆశాభంగాల, ఆవేశాల తరం అది. ప్రజాస్వామ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థను నిలదీసి సాధించు కోవాల నుకున్నారు. ఆ ప్రయత్నంలో ఎన్నో కష్టనష్టాలు, అంతే కాదు, ఎన్నో విజయాలు కూడా ఉండేవి. అత్యవసర పరిస్థితిలో ప్రతిపక్షం అన్నది మొత్తంగా నిర్బంధానికి గురి అయితే, అదును దొరకగానే, జాతి యావత్తు ఆధి పత్యాన్ని గద్దెదించి చూపించింది. పెత్తనం, నియంతృత్వం, ఆధిపత్యం, దౌర్జన్యం చెలాయించిన వారిలో కూడా కొన్ని విలువలు ఉండేవని ఇప్పుడు చెప్పుకోవలసి వస్తోంది. గత ఎనిమిదేళ్లుగా దేశంలో వస్తున్న మార్పులను ఎట్లా అర్థం చేసుకోవాలో తెలియని పరిస్థితి కనిపిస్తోంది. ఈ అహంకారం తొలగి ప్రజల నేరుగా సంబంధాలు పెట్టుకుంటే తప్ప సక్రమమైన,సమగ్ర పాలన అందదు. నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలిసిపోక తప్పదు. అయితే అప్పటి వరకు ప్రజలకు కూడా బాధలు తప్పవు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# వెధవ బుద్ధి

బస్సుకు టైం అయిపోతోందని పరుగు పరుగున బ్యాగ్ పట్టుకుని బయటకు వచ్చాడు పశుపతి. పశుపతికి ఏదో చెప్పాలని వాడి నాన్నమ్మ కాంతమ్మ బయటికి వస్తుండగానే ఓ ఆటో రావడం, పశుపతి ఆటోలో బస్సు స్టాండుకు వెళ్ళిపోవడం జరిగాయి.

అలా బస్టాండుకు వెళ్ళే సరికి మరో గంట వరకు బస్సు లేదని పశుపతికి తెలిసింది. సరే బస్టాండు బయటకు వచ్చేసరికి అక్కడ ఒక 'తుఫాన్' వ్యాను నిలబడి ఉంది.

"ఆత్మకూర్,ఆత్మకూర్" అంటూ ఆ వ్యాను డ్రైవర్ అరుస్తున్నాడు.

"అమ్మయ్యా" అనుకుంటూ పశుపతి వ్యాను ఎక్కి, వెనుక ఉన్న ఖాళీసీటు ఎక్కేశాడు. బ్యాగు తన సీటుకింద సర్దేసుకున్నాడు. అప్పుడే మరొక వ్యక్తి వ్యాను ఎక్కాడు. పశుపతి ఎదురుగా ఉన్న ఖాళీ సీటులో కూర్చున్నాడు. ఆవ్యక్తి కూడా అచ్చం పశుపతి బ్యాగులాటి బ్యాగే తెచ్చాడు. ఆ బ్యాగు చూసి పశుపతి ఆశ్చర్య పోయాడు. ఆ తరువాత కొంత పశుపతి మనస్సులో ఒక దుష్ట ఆలోచన రూపు దిద్దుకొంది! తన బ్యాగు అతని బ్యాగు ఒకటిగానే ఉన్నాయి కనుక,శుభ్రంగా తన బ్యాగును అతని బ్యాగు స్థానంలో పెట్టి ,ఆ బ్యాగు తీసుకుంటే అందులో విలువైన సామాన్లు లేక డబ్బు ఉంటే తన పంట పండినట్లే కదా! తన బ్యాగులో ఒక జత బట్టలు,షేవింగ్ కిట్ తప్ప మరేమీ లేవు! అలా ఆలోచించి ఆలోచించి వ్యాను బయలు దేరాక, సదరు వ్యక్తి నిద్రలోకి జారుకున్నాక మెల్లగా ఎవరికీ మానం రాకుండా, అతని బ్యాగ్ స్థానంలో తన బ్యాగు పెట్టి అతని బ్యాగును తన సీటుకింద పెట్టాడు!

అప్పటినుండి పశుపతి మనసులో టెంక్షన్ పెరిగి పోయింది. వ్యాను భైరిపురం వచ్చేసరికి వ్యాను ఆపమని చెప్పి డ్రైవర్ కి డబ్బులు ఇచ్చి ఒడి ఒడిగా అడుగులు వేసుకుంటూ వెళ్ళి పోయాడు. ఇక ఎవరూ దిగక పోయేసరికి వ్యాను తుర్రున వెళ్ళి పోయింది.

పశుపతి ఓ చెట్టు కంద కూర్చుని బ్యాగు




తీసి చూస్తే ఏముంది. ఓ పాత లుంగీ, సబ్బుపెట్టె, దువ్వెన,టూత్ బ్రష్, మూడు నోట్ బుక్కులు ఉన్నాయి. పశుపతి నిరాశతో తల కొట్టుకున్నాడు. అలా మరొక బస్సు ఎక్కి ఆత్మకూరుకి వెళ్ళి తన అక్క ఇంటికి వెళ్ళి పని చూసుకుని,తాపీగా పొద్దున్నే మరో బస్సు ఎక్కి కర్నూలు వచ్చాడు.

ఇంట్లోకి వస్తూనే నాన్నమ్మ " ఒరే పశూ, నిన్న తొందరలో నేను చెప్పేది వినకుండా వెళ్ళావు, నీ అక్కకు ఇవ్వడానికి నీ బ్యాగులో,జంతికల డబ్బా, ఐదొందలు పెట్టాను, చూసుకున్నావా?" అడిగింది.

పశుపతికి మతి పోయింది.తన వెధవ బుద్ధి వలన అప్పళంగా ఐదు వందలు, జంతికలు ఎవడికో అప్పగించి,వాడి మురికి పట్టిన పాత లుంగీ,ఎంగిలి టూత్ బ్రష్ తెచ్చు కున్నాడు. కాంతమ్మ పశుపతికి టీ ఇవ్వడానికి వంటింట్లోకి వెళ్ళింది. పశుపతి తను తెచ్చిన బ్యాగును కళ్ళప్పగించి చూస్తుండి పోయాడు!

కంచనపల్లి వేంకట కృష్ణారావు
9348611445

# తొలి తెలుగు క్రైస్తవ కవి పురుషోత్తమ చౌదరి


ఆగస్టు 23 చౌదరి వర్ధంతి

ఆంధ్రక్రైస్తవ సంకీర్తనా పితా మహులు, తెలుగు క్రైస్తవ సంఘ పితామహుడు అని పిలువబడే కవిశేఖరుడు చౌదరి పురుషోత్తం పేరు వినని, ఆయన పాట గానం చేయని తెలుగు క్రైస్తవులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. ప్రముఖ వాగ్గేకారుల, ముఖ్యంగా త్యాగ రాయ కృతులతో గేయకవిత శిఖరాయమాన ప్రాభవాన్ని సంతరించుకొన్న 19వ శతాబ్దిలో, హిందూ దేవుళ్ళనే కీర్తించేందుకు కృతులుగాని, కీర్తనలు గాని కోకొల్లలుగా జన బాహుళ్యానికి అందుబాటులోకి వచ్చిన తరుణంలో 19వ శతాబ్ది పూర్వార్ధం లోనే మొట్ట మొదటి సారిగా అన్య మతానికి చెందిన దేవుని కీర్తించేందుకు కీర్తనలను రచించిన కవి పురుషోత్తమ చౌదరి. 19వ శతాబ్దిలో క్రైస్తవ మతాన్ని స్వీకరించి, మనసా, వాచా, కర్మణా, క్రైస్తవ మత ప్రచారా ర్థం రచనలు చేసిన తొలి తెలుగు క్రైస్తవ కవి పురుషోత్తమ చౌదరి. అనేక క్రైస్తవ పద్య కృతులను, కీర్తనలను రచించి ఆంధ్ర క్రైస్తవ సార్వభౌముడు'గా ఖ్యాతి నొందారు.

పురుషోత్తం చౌదరి (సెప్టెంబరు 5, 1803 – ఆగష్టు 23, 1890) తెలుగు క్రైస్తవ పదకవితా పితామహుడు. తొలి తెలుగు క్రైస్తవ వాగ్గేయకారులు. సి.పి. బ్రౌన్, త్యాగరాజుకు సమకాలి కులు. తాను రాసిన కీర్తనలను స్వయంగా గానం చేస్తూ ప్రజా బాహుళ్యానికి అందించారు.

శ్రీకాకుళం జిల్లా తెంబూరు (పాతపట్నం) శివారు మదనా పురం (తెంబూరు (పాతపట్నం) లో 1803, సెప్టెంబరు 5 న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన సుభద్రాదేవి, కూర్మా నాథ చౌదరి దంపతులకు జన్మించారు.

తల్లి వీరి పూర్వీకులు పశ్చిమ బెంగాలు నుండి ఒరిస్సా ప్రాంతానికి వచ్చి స్థిరపడిన బెంగాల్ బ్రాహ్మణులు. తమ మతాచారాల ప్రకారం పురుషోత్తమ చౌదరికి ఏడు సంవత్సరాలప్పుడే ఉపనయన సంస్కారం జరిపి, గాయత్రీ మంత్రాన్ని ఉపదేశించారు. పురుషోత్తం చౌదరి బాల్యం నుండే మతనిష్ట కలిగి ఉండేవారు. నిరంతర విగ్రహారాధన, తీర్థ యాత్రలతో పాటు భుజాలపై వైష్ణవ మత సూచకాలైన శంఖు చక్రాల్ని కూడ కాల్పించు కొన్నారు. 1823 లో తన మేనమామ కుమార్తె యైన రాధామణి దేవిని వివాహం చేసికొన్నారు. సంస్కృతం, ఒరియా, తెలుగు భాషల్లో ప్రావీణ్యతను సంపాదించి, 20 సంవత్సరాలకే కవిత్వం రాయడం ఆరంభిం చారు. క్రైస్తవ్యాన్ని స్వీకరించక మునుపు చాలా హిందూ మత సంబంధిత భక్తి రచనల్ని చేశారు. ఆయన తన అన్న గారి పాఠశాలలో పనిచేస్తుండే వారు. అప్పుడే క్రైస్తవ్యం పట్ల ఆసక్తి కలిగి, దాని గురించి తెలుసు కోవాలనే తపనతో అన్వేషిం చడం మొదలు పెట్టారు. అదే సమయంలో ఆధునిక ప్రేషిత పితామహుడు ( %ఱశ్రీశ్రీవతీ శీట ఎశీఎవతీఅ ఎఱం-ంఱశీఅం% ) గా పేరుగాంచిన విలియమ్ కేరీ తెలుగులో వ్రాసిన కరపత్రం ( %ఱతీఖ్షీ%) ఒకటి పురుషోత్తంకు చేతికి అందింది. అది చదివిన పురుషోత్తంకు క్రీస్తు గురించి మరి యెక్కువగా తెలుసు కోవాలని పించింది. దైవ సంకల్పం ప్రకారం మిషనరీ హెలెన్ నాట్, విలియమ్ డాసన్ మొదలైన క్రైస్తవ ప్రముఖులతో పరిచయం కలిగటం, అప్పటికే రెవ. ప్రిచెట్ (1818) తెలుగు లో అనువదించిన నూతన నిబంధన తన చేతికందటంతో ఆయన ఆశ నెరవేరింది. పురుషోత్తం చౌదరి




దాన్ని బాగా చదివారు. 1829 లో విశాఖ పట్నంలో క్రైస్తవ సాహిత్యాన్ని అధ్యయనం చేశారు.1833 అక్టోబరు 6 వ తేదీన క్రీస్తుని అనుసరించాలని నిర్ణయించు కొన్నారు.1833లో 'కులాచార పరీక్ష' అనే పత్రికను రాసి, కుల వ్యవస్థను ఖండించారు. 1833 అక్టోబరులో కటక్‌లో 'బాప్తిస్మం' తీసుకొని, క్రైస్తవ మత ప్రచారం ప్రారంభించారు. 18 రోజులు కాలినడకన పాటలు పాడు కుంటూ ప్రచారం చేస్తూ మద్రాసు వెళ్లారు.1833 అక్టోబరు 6 వ తేదీన అదే రోజు తన తోటి క్రైస్తవులతో కలిసి ఆరాధిస్తూ..."మా యేసుక్రీస్తుని %--% మరుగు గల్గెనురా, నా యాత్మ ఘన రక్ష %--% నగము నెక్కెనురా"...అనే కీర్తనను పాడారు. అది తెలుగులో వెలువడిన మొట్టమొదటి క్రైస్తవ గీతం.

పురుషోత్తం క్రైస్తవుడవ్వడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుండి ఎంతో వ్యతిరేక తను, మరెన్నో అవరోధాలను ఎదుర్కోవలసి వచ్చింది. కాని ఈ శోధనలన్నీ తనలో నిరాశను కలిగించడానికి బదులుగా తాను పొందిన రక్షణాను భవాన్ని ఇతరులకు ప్రకటించా లనే తృష్ణను పెంచాయి. 1836 ఏప్రిల్ 3 వ తేదీన ఆయన భార్య రాధామణి దేవి కూడా క్రైస్తవ్యాన్ని స్వీకరించారు. ఆ సంవత్సరమే చౌదరిని మిషనరీగా అభిషేకించారు. అనేక శ్రమలకు, తిరస్కారాలకు గురైనప్పటికీ, విశ్వాసంలో వెనుకడుగు వేయక, వేలకొలది మైళ్ళు కాలినడకను ప్రయాణిం చి, ఆంధ్ర దేశంలో అధికభాగం పర్యటిస్తూ విస్తృత సేవ చేసి, తెలుగు క్రైస్తవ సంఘ పితా మహుడయ్యారు. చౌదరి విరచిత ఆణిముత్యాల లాంటి పాటలన్నీ కేవలం భక్తిపూరిత మైనవే కాకుండా, సాహితీ సంపదతో తుల తూగు తుంటాయి.

కేవలం కీర్తనల్ని మాత్రమే గాక " క్రైస్తవ నీతి ప్రకాశం, సత్య వేద సార సంగ్రహం, "కులాచార పరీక్ష" ఇత్యాది ఎన్నో గ్రంథాల్ని కూడా రచించారు. ఆయన రచనల్లో ఎక్కువగా విగ్రహారా ధనని ఖండించారు. ఆయన వ్రాసిన ప్రతి పాట స్వీయ జీవితానుభవ లోతుల్లో నుండి పెల్లుబికినదే. అందుకే అవి ఈ నాటికీ తెలుగు క్రైస్తవ సాహిత్యంలో సజీవ సంకీర్తన లుగా నిలిచి పోయాయి. 1882 లో కనుచూపు పూర్తిగా మందగించిన సమయంలో తన కుమార్తెను పిలిపించుకొని, "సకలేంద్రియములారా %--% చాలు మీ పనిదీరె" అనే పాటను పాడి, ఆమెచే వ్రాయించారు. చివరకు 1890, ఆగస్టు 23 న తన 87 వ యేట ప్రభువుని చేరుకొన్నారు.

చౌదరి కవి ఎన్నో కీర్తనలు రచించారు. పద్య కావ్యాల రచనలలో పద్య కృతులు ఐదు లభిస్తున్నాయి. వాటిలో రెండు శతకాలు – ఒకటి 'యేసు నాయక శతకము'బీ రెండవది 'యేసు క్రీస్తు ప్రభు శతకము'. ఇక, 'పంచ చామర పన్నములు' పంచ చామర ఛందస్సులో మకుట సహితంగా యెహోరీవాను దలతున్" అన్న కీర్తనను పొందు పరిచాడు కవి. సాగిన అర్థశతి. 'పంచ రత్నములు' ఐదు సీస పద్యాల సంకలనం. క్రైస్తవ నీతి ప్రకాశము, 'సత్యవేద సార సంగ్రహము' అనేవి పద్య కావ్యాలు, వీటిలో క్రీ.శ. 1845లో వెలువడిన 'యేసు నాయక శతకము' తెలుగు శతక వ్మాయంలో మొట్ట మొదటి క్రైస్తవ శతకం. ప్రస్తుతం చౌదరి రాసిన కీర్తన వినిపించని చర్చి, క్రైస్తవుల ఇళ్లు లేవు. 1933లో చౌదరి శతజయంతి ఉత్సవాలు ఆంధ్రా – ఒరిస్సాలో ఘనంగా నిర్వహించారు. పురుషోత్తమ చౌదరి స్వహస్తాలతో శ్రీకాకుళం చిన్న బజారులోని తెలుగు బాప్టిస్టు చర్చిని దాదాపు 150 ఏళ్ల క్రితం నిర్మించారు. ఆయన భార్య శ్రీకాకుళంలోనే మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494




**తెలుగు భాషాభిమానుల, పాఠకుల కోసం....**

తెలుగు భాషపై అభిమానంతో, అనురక్తితో గత నెలరోజులుగా, బహుభాషావేత్త, భాషాశాస్త్రవేత్త, పండితుడు, అనువాదకుడు, కేంద్ర సాహిత్య అకాడమీ బిరుదుచే గౌరవింపబడిన డా. నలిమెల భాస్కర్,. ప్రతి రోజు ముఖపుస్తకంలో రాస్తున్న విలువైన తెలుగు భాషా సొగసులను, విరుపులను, జాతీయాలను, వాడుక పదాల పుట్టుపూర్వోత్తరాలను కలగలిపి, ఇతర భాషలలో ఉన్న సమానార్థకాలను విశ్లేషిస్తున్నారు. ఆయన కలం నుండి జాలువారుతున్న అనేక అంశాలను, తెలుగు భాషాపై అనురక్తిగల పాఠకుల కోసం ప్రతిరోజు కొన్నిటిని అందిస్తున్నాం. -ఎడిటర్

# "మండి పడ్డాడు"."మండు కొచ్చింది'

ఆయన "మండి పడ్డాడు".ఈయనకు "మండు కొచ్చింది".పైగా"మంటల పడ్డట్లు ఐంది". ఇంకా"మంటర మంటర అనుకుంట వచ్చిండు".విశేషించి "గరం గరమైండు".అతనికి "కోపం నషాళానికి అంటింది".ఇతనికి "అరికాలి మంటనెత్తికెక్కింది". ఆమె... "ఆగ్రహోదగ్రురాలైంది".ఈమెకు"అగ్గురమైన(ఆగ్రహమైన)కోప మొచ్చింది".నువ్ చిందులు తొక్కితే",నేను "ఇంతెత్తుఎగిరిన".అతగాడు కోపిష్టి". ఇతగాడు"కోపగొండి,కోపగొండోడు,కోపగొండిమనిషి".నువ్వు"వ ఋక్కోపి"వి.నేను"ఈగ వాలంగనే ముక్కుకోసుకుంట". మీరు"చిర్రుబుర్రులాడతారు".మాకు"చిర్రుకచ్చింది".మేం"గుర్రు మన్నం".ఇంకా "గుర్కాయించినం".వాళ్ళు చీటికిమాటికి "కస్సుమంటారు".వీళ్ళుగడిగడికి"కంయ్యిమంటరు". ఇంకావీళ్ళల్లో కొందరికి "కుక్కమొకం".ఎవరైతేనేం వాళ్ళూ..వీళ్లూ..అందరూ "కసురుకుంటారు".ఆయన "అగ్గిమీద గుగ్గిలమయ్యాడు".ఈయనను మాట్లాడియ్య వశమే కాదు, "మెండు మీద వున్నడు".ఆ మహాతల్లి "కస్సుబుస్సులాడితే",ఈమె "బుస్సుమంటున్నది"."గుస్సమీదవున్నది".ఉంటాను.నేను చివ్వరి కొచ్చాను.మీరు "చివ్వరకు రాకుండ్రి." .నన్ను కోప్పడొద్దండీ..నేనేమీ తప్పు చేయలేదు

.......

కొందరుయథాలాపంగానో,ఊతపదంలానో,కోపసందర్భంలోనో" నీ సిగ దరగ"అనేస్తారు.మరి కొందరు"నీ శికెంటికెల్ గొరిగిత్త"అంటున్నారు."సిగ"కూ,"శికె"కూ మూలంసంస్కృత"శిఖ".కొంతమంది తరిగితే,కొందరు కొరుగుతున్నారు.తేడా పెద్దగా లేదు మరి."ఎంటికెల్" అనే హలంతం ద్రావిడ లక్షణం."కొరిగిత్త"ఏమిటి.. "కొరిగిస్త"అనాలి కదా అని పండితులు భ్రుకుటి ముడిస్తే.."ఈ క్షణంబ వత్తు","ఇప్పుడ తెత్తు"అని నన్నయ అనలేదా అనేది నా జవాబు. ఇంకొన్ని వాక్యాలు:ఆ ఇద్దరు సిగపట్లు పడుతున్నారు.వాళ్ళు కచాకచిగా,కేశాకేశిగా తలపడుతున్నారు అని.దీనికి దీటుగా"ఆఇద్దరు శికెల్ శికెల్ పట్టుకుని కొట్టుకుంటున్నరు"అని వుంది."అంత హడావుడి దేనికి.. కొంపలంటుకుపోయాయా?"అనే ప్రశ్న ఓ చోట."గంత రడారుడిగ ఎందుకు..ఏం మునిగి పోయింది?"అనేపృచ్ఛఇంకోచోట.దురదృష్టవశాత్తు సన్నిహితులుపోయినపుడు"గుండెలుబాదుకుంటారు"కొంతమంది .మరికొఃదరు అదృష్టం వంకరై దగ్గరోల్లు చనిపోతే"బొచ్చె అంత గుద్దుకుంటరు".అదృష్టం వంకర"ఎంత అర్థస్ఫురణ కలిగిన అభివ్యక్తి!."పెట్టే బేడా సర్దుకుని బయల్దేరడం"ఒక ప్రాంతంలో."మూట ముల్లె సదురుకొని బయిలెల్లుడు"మరో ప్రదేశాన."సర్దుకుని"అనేది"సదురుకొని"గా వర్ణవ్యత్యయం అంటామే అలా సర్దుకుంది.ఓ చోట"దరిద్రం తాండవిస్తే",ఇంకో దగ్గర"కుండల్ కొట్లాడుతై".ఇంట్లో ఇనుప గజ్జెల తల్లి తిష్ట వేస్తే..తెలంగాణ ల ఏకంగా" నెత్తి మీదనే జెట్టక్క కూసుంటది".మాట తీరులెన్నైనా అర్థం ఒక్కటే కదా!

డా. నలిమెల భాస్కర్

# అమిత్ షాచెప్పులు మోసిన బండి

## నెట్టింట వైరల్‌గా మారిన వీడియో

## బండిని విమర్శిస్తూ ట్రోల్ చేస్తున్న నెటిజన్లు

హైదరాబాద్,ఆగస్ట్22 : మునుగోడు పర్యటనలో భాగంగా తెలంగాణకు వచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా మొదట సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని సందర్శించారు. అమ్మవారి దర్శనం చేసుకుని ఆలయం బయటకు అమిత్ షా వచ్చినప్పుడు ఆయన వెంటే ఉన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన పని చూసి అక్కడున్నవాళ్లంతా ఆశ్చర్యపోయారు. ఆ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై ఓవైపు తెరాస, మరోవైపు నెటిజన్లు మండిపడుతున్నారు. ఆదివారం కేంద్ర మంత్రి అమిత్ షా మునుగోడు పర్యటనకు ముందు సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం అమిత్ షా బయటకు వస్తుండగా ఆయన వెంటే ఉన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్.. షా కంటే ముందు వెళ్లి ఆయన చెప్పులు తీసినట్లు ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై తెరాస సోషల్ మీడియా ఇంఛార్జ్ గుజరాత్ నాయకులకు ఉరికురికి చెప్పులు తొడగడం తెలంగాణ ఆత్మగౌరవమా..? అంటూ పోస్టు చేయగా.. ఇతర శ్రేణులు ఆ వీడియోను రీ ట్వీట్ చేస్తూ ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియో చూసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ స్వయంగా దీన్ని రీట్వీట్ చేయడంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. అటు కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ సైతం స్పందించారు. బండి సంజయ్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారంటూ ఆయన వీడియో విడుదల చేశారు. దిల్లీ చెప్పులు మోసే గుజరాతీ గులాములను, దిల్లీ నాయకులకు చుక్కలు చూపిస్తున్న నాయకుణ్ని తెలంగాణ రాష్ట్రం గమనిస్తోంది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచే ప్రయత్నాన్ని తిప్పిగొట్టి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలపడానికి తెలంగాణ సబ్బండ వర్ణం సిద్ధంగా ఉంది' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. బానిస రాజకీయాలకు బీజేపీ తెర లేపిందని కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ విమర్శలు గుప్పించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... బండి సంజయ్ అమిత్ షా చెప్పులు మోశారన్నారు. తెలంగాణసమాజాన్ని అమిత్ షా కించ పరిచారని మండిపడ్డారు. మునుగోడు ఆత్మగౌరవం చెబుతున్న బీజేపీ ... తెలంగాణ ఆత్మగౌరవాన్ని మోదీ, షా కాళ్ల వద్ద తాకట్టు పెట్టిందని తెలిపారు. భారత రాజ్యాంగం సమానాత్వన్ని ప్రొత్సహిస్తుంటే... బీజేపీ బానిసత్వాన్ని ప్రొత్సహిస్తోందన్నారు. బీజేపీ మనువాదంతో... స్త్రీ సమానత్వాన్ని కోరదని చెప్పారు. బీజేపీ విధానాల వల్లే మునుగోడులో రాజగోపాల్ రెడ్డి తప్ప మరెవరు చేరలేదని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## కేసీఆర్ కుటుంబానికి ఈడీ విచారణ తప్పదు

**కవిత బండారం కూడా విచారణలో బయటపడుతుంది**
**హెచ్చరించిన బీజేపీ నేత మురళీధర్‌రావు**

హైదరాబాద్,అగస్టు22: కేసీఆర్ కుటుంబం ఈడీ విచారణకు సిద్ధంగా ఉండాలని బీజేపీ నేత మురళీధర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. వారు




చేసిన అవినీతి అక్రమాలపై విచరణ తప్పదని అన్నారు. ఇది తెలిసే సిఎం కెసిఆర్ పదేపదే ఇడి బెదరింపులు అంటూ మాట్లాడుతున్నారని మండి పడ్డారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... చేసిన అవినీతి నుంచి కేసీఆర్ కుటుంబం తప్పించుకోలేద న్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత పాత్ర ఏంటనేది విచారణలో తేలుతుందని అన్నారు. తప్పును కప్పిపుచ్చుకోవటానికి కవిత బీజేపీపై ఆరోపణలు చేయటం తగదన్నారు. అమిత్ షా, జూ ఎన్టీఆర్ భేటీపై.. మాట్లాడుతూ భవిష్యత్‌లో ఏమైనా జరగొచ్చని చెప్పుకొచ్చారు.అమిత్‌ష, జూ ఎన్టీఆర్ మధ్య భేటీలో రాజకీయ పరమైన అంశాలు కూడా చర్చకు వచ్చి ఉండవచ్చన్నారు. రజాకార్ల ఫైల్స్ సినిమా రావాలని ప్రతి హిందువు కోరుకుంటున్నారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాలను మార్చబోతోందని మురళీధర్ రావు పేర్కొన్నారు. ఇక్కడ బిజెపి గెలుపును ఎవ్వరూ ఆపలేరని అన్నారు. ప్రజలు టిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయి ఉన్నారని అన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయంచ ప్రభాకర్ మృతి



జగిత్యాలఆగస్ట్ 22 (ప్రజా మంటలు) : పట్టణ ప్రముఖులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, సామాజిక వేత్త, %% రాయంచ ప్రభాకర్ కొంత కాలంగా అనారోగ్యం తో బాధ పడుతూ మృతి చెందారు. జగిత్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యతక్షులుగా, లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా, గీతావిద్యాలయం అధ్యక్షులుగా సమాజానికి ఎన్నో సేవలు అందించారు.

## ద్రవ్యోల్బణం, నిరుద్యోగంపై మాట్లాడండి

### కేంద్రాన్ని నిలదీసిన ఆప్ చీఫ్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ, అగస్టు22: కేంద్ర ప్రభుత్వం ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ద్రవ్యోల్బణం,



నిరుద్యోగంతో సహా అనేక సమస్యలపై కేంద్రాన్ని నిలదీసిన ఆయన.. ఈ దేశం ఎలా పురోగమిస్తుందన్నారు. 'ఈ వ్యక్తులు సీబీఐ-ఈడీ ఆడుతూ ప్రభుత్వాలను పడగొట్టడంలో బిజీగా ఉంటే.. ప్రజలు తమ సమస్యల గురించి ఎవరితో మాట్లాడుతారు' అన్నారు. 'రూపాయి పడిపోతోంది. ద్రవ్యోల్బణంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిరుద్యోగం ఎక్కువగా ఉన్నది. ఈ వ్యక్తులు సీబీఐ-ఈడీ ఆడుతున్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను పడగొట్టడంలో, రోజంతా వ్యాపారం చేయడంలో బిజీగా ఉన్నారు' అని విమర్శించారు. ఇదిలా ఉండగా.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోదీకి, ఆప్ అధినేత కేజ్రీవాల్‌కు మధ్యే పోటీ ఉంటుందని ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పేర్కొన్న సంగతి తెలిసిందే. ప్రజలు మోడీకి ప్రత్యామ్నాయంగా కేజ్రీవాల్‌ను చూస్తున్నారన్నారు.

## ప్రియుడితో కలసి భర్త హత్యకు సుపారీ

బెంగళూరు,ఆగస్ట్22: ప్రియుడితో కలిసి ఓ ఇల్లాలు కట్టుకున్న భర్తను హత్య చేయాలనుకుంది. అందుకోసం కొందరు రౌడీలకు సుపారీ కూడా ఇచ్చింది. కానీ ఎవరు తీసిన గోతిలో వారే పడతారన్నట్లు చివరికి ప్రియుడి ప్రాణాలు పోవడంతో షాక్ కు గురైంది. పోలీసులు అరెస్ట్ చేయడంతో కటకటాలు లెక్కబెడుతోంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన జులై 23న బెంగళూరులో జరిగింది.

బెంగళూరుకు చెందిన అనుపల్లవికి కొన్నేళ్ల క్రితం నవీన్ కుమార్ అనే వ్యక్తితో వివాహమైంది. కొంతకాలం పాటు వారి దాంపత్య జీవితం హ్యాపీగానే సాగింది. అయితే అనుపల్లవి హిమవత్ కుమార్ అనే వ్యక్తితో వివాహేతర సంబంధాన్ని ఏర్పరుచుకుంది. దీంతో దంపతుల మధ్య తరచుగా గొడవలు జరిగేవి. ఈ క్రమంలోనే భర్తను హత్య చేయించేందుకు ప్రియుడితో కలిసి అనుపల్లవి ప్లాన్ వేసింది. అనుకున్నదే తడవుగా హరీశ్, నాగరాజ్, ముగిలన్ అనే వ్యక్తులతో రూ.2 లక్షలకు సుపారీ కుదుర్చుకుంది. ముందుగా రూ.90 వేలు అడ్వాన్స్ ఇచ్చి... మిగతావి పని అయ్యాక ఇస్తానని చెప్పింది. ఇక పనిలోకి దిగిన కిరాయి హంతకులు ఆమె భర్త నవీన్ కుమార్ ను కిడ్నాప్ చేసి తమిళనాడుకు తీసుకెళ్లారు. కానీ అతడిని చంపడానికి వాళ్లకు ధైర్యం సరిపోలేదు. దీంతో వాళ్లు మంచి ఫ్రెండ్స్ గా మారారు. మందు పార్టీ కూడా చేసుకున్నారు. ఇక అనుపల్లవి తన భర్త హత్య గురించి కిరాయి రౌడీలకు ఫోన్ చేసి ఆరా తీసింది. దీంతో ఆ ముగ్గురు భర్తను హత్య చేసినట్లు ఆమెతో అబద్ధం చెప్పారు. ప్రూఫ్ గా టమాట కెచప్ ఆమె భర్త శరీరంపై చల్లి ... ఆ ఫోటోలను ఆమెకు పంపించారు. ఫోటోలను చూసిన ఆమె ప్రియుడు హిమవత్ కుమార్ తీవ్ర భయాందోళనకు గురయ్యాడు. పోలీసులు అరెస్ట్ చేస్తారన్న భయంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో ప్రియుడితో కలిసి జీవిద్దామనుకున్న అనుపల్లవి షాక్ కు గురైంది. ఇదిలా ఉండగా వారం రోజుల తర్వాత భర్త తిరిగి రావడం, పోలీసులకు జరిగిందంతా చెప్పడంతో ఆ ఇల్లాలు ఖంగుతింది. పోలీసులు రంగప్రవేశం చేసి సుపారీ గ్యాంగ్ తో పాటు ఆమెను, ఆమెకు సహకరించిన ఆమె తల్లిని అరెస్ట్ చేశారు. అటు భర్తకు దూరం అయ్యి, ఇటు ప్రియుడిని కోల్పోయి ప్రస్తుతం ఆమె కటకటాలు లెక్కబెడుతోంది.

# నిజాంను ధిక్కరించిన ధీశాలి కేశవులకు నివాళులు

### ధర్మపురిలో ఘనంగా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలు...

ప్రాచీన పుణ్య క్షేత్రమైన ధర్మపురి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ నిర్ణయానుసారం జగిత్యాల



జిల్లాలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమంలో భాగంగా ప్రారంభ వేడుకలను ధర్మపురి క్షేత్రంలో ప్రాంభించారు. రెండు వారాల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

రాష్ట్రంలోనే ఒక ముఖ్య సంఘటనగా, 1947లో స్వాతంత్ర్య ప్రకటన వెలువడగానే, ఆగస్టు 16న ఉదయాత్పూర్వం ధర్మపురి వాస్తవ్యులు, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధులు, దివంగత మహానేత కే వీ కేశవులు, తమ సహచరుడు సన్నిహిత సహచరులు మాణిక్య శాస్త్రి సమక్షంలో నిజాం ఏలుబడిలో ఉన్న ప్రాంతంలో నిర్బంధాన్ని లెక్కచేయక, పోలీసులకు వెరవక గోదావరి నది ఒడ్డున గల తమ స్వగఅహంలో భారత జాతీయ మువ్వన్నెల జెండాను ఎగుర వేసిన. ఈ నేపథ్యంలో... వజ్రోత్సవాల నిర్వహణకు పాత బడిన కేశవులు గఅహమే సరైన వేదికగా ఎంచి, పాత భవనాన్ని తీర్చి దిద్దారు. ప్రారంభ దినాన మంత్రి ఈశ్వర్ గౌరవ వందనం స్వీకరించి, కేశవులు గఅహ పై భాగానికి వెళ్లి, 75క్రితం జెండా ఎత్తిన చోటే, ఆనాటి మధుర క్షణాలను గుర్తుకు తెస్తూ, ప్రముఖుల సమక్షంలో పతాకావిష్కరణ గావించి, కేశవులు, మాణిక్య శాస్త్రి లకు నివాళులు అర్పించారు.

పెద్దపెల్లి ఎంపీ వెంకటేశ్ నేత, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, జిల్లా కలెక్టర్ రవి, ఎస్పీ సింధు శర్మ, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్, చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్, డీఎస్పీ ప్రకాశ్ తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గన్నారు. వందలాదిగా కార్యక్రమాన్ని తిలకించారు. విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించారు.

**నైజాంను ఎదిరించిన ధీశాలి కేశవులు**

స్వాతంత్ర్య పోరాటంలో భారత మాత దాస్య శఅంఖలాల విముక్తి కోసం సర్వం త్యాగం చేసిన మేరునగ ధీరుడాయన. భరతమాత దాస్య విముక్తి కోసం రాజీలేని పోరు చేసిన దేశభక్తుడు. ధర్మపురి క్షేత్రానికి చెందిన స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ మంత్రి కర్నె వెంకట కేశవులు భారత దేశం స్వాతంత్ర్యం పొందిన 1947 ఆగస్టు 15న అర్ధ రాతి ధర్మపురి క్షేత్రంలోని తమ ఇంటి వద్ద జాతీయ పతాకాన్ని ఎగుర వేసిన ధీశాలి. తమ 23వ ఏట నిజాం ఏలుబడిలో దేశానికి స్వాతంత్రం వచ్చిన దినాన పతాకా విష్కరణ చేసిన ఆయన తన 95వ ఏట ఏడు పదుల ఏళ్ళ అనంతరం 2018 ఆగస్టు 15న పాతదైన తమ స్వగఅహం వద్దే జెండా ఎగుర వేయడం విశేషం. అలాగే అదే రోజు స్థానిక చైతన్య భారతి విద్యా సంస్థలలో కేశవులకు స్వస్థలంలో చివరి సన్మానం జరపడం విశేషం.

1924 జనవరి 14న ధర్మపురి క్షేత్రంలో జన్మించిన కేశ వులు, ధర్మపురి, కొత్తపెల్లి, జగిత్యాల పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. జగిత్యాలలో



8వ తరగతిలోనే వందేమాతరం గీతాలాపన చేసి, శిక్షకు గురయ్యారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు బాట పట్టి గ్రామాలలో చైతన్య కాంతులు వెలిగించడంలో కలతకలత్యులైనారు. అజ్ఞాత వాసం గడిపారు. స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో ఆయన నాయకత్వంలో 75మందితో బల్హార్షా క్యాంపు నిర్వహిస్తున్న సమయంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ సందర్శించి, తనను అభినందించగా, అనంతరం పివి కూడా నిర్వహణను పరిశీలించి వెళ్ళారని చెపుతుండే వారు.

1947 ఆగస్టు15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినా, నిజాం పాలన నుండి ఈ ప్రాంతానికి విముక్తి కలుగలేదు. నైజాం ఏలుబడి ప్రాంతంలో జాతీయ పతాకావిష్కరణలు నిషేధితాలు. ఈ క్రమంలోనే శిక్షలకు పెరవక, రాజీలేని పోరాట యోధునిగా, తాము కోరుకున్న స్వాతంత్ర్యం సిద్ధించిన శుభ తరుణాన, ధర్మపురి క్షేత్రం వాసులందరినీ పిలిచి, మరీ తమ స్వంత ఇంటి పైనే జాతీయ జెండా ఎగుర వేసారు. పోలీసులు విషయం తెలిసి హుటాహుటిన నాన్ బెయిలబుల్ వారంట్తో విచ్చేయగా, మరో అనుచరులు, పౌరాణిక ప్రసిద్ధులు సంగనభట్ల మాణిక్య శాస్త్రితో కలిసి తమ ఇంటి ముందు నుండి గోదావరిలో దూకి, బల్లకట్టు ద్వారా ఇరువురు మంచిర్యాల రేవుకు, తద్వారా రైలు ద్వారా ముంబయి చేరుకుని, అజ్ఞాత వాసం గడిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ ఫలితంగా హైదరాబాద్ రాష్ట్రం విలీనం ప్రకటన తరువాత ధర్మపురికి వచ్చి నేరుగా పోలీసు స్టేషన్ వెళ్ళి, అక్కడ జెండా ఎగుర వేసి, వందనం చేసి, ఇంటికి చేరుకున్నారు. ప్రస్తుతం తమ 95వ ఏట ఆగస్టు 15న ఉదయం నాటి జ్ఞాపకాల నడుమ తిరిగి అదే చోట జెండా ఎగుర వేశారు.

కేశవులు అనారోగ్యంతో 2019 జనవరి 30న హైదరాబాద్ లో పరమపదించగా, దిగవంత నేత ఆకాంక్ష మేరకు తమ స్వస్థలమైన ధర్మపురిలో, గోదావరి తీరంలో... మంత్రి కొప్పుల ఈశ్వర్ చొరవతో ప్రభుత్వ లాంచనాలతో ఫిబ్రవరి 1న అధికారికంగా అంత్యక్రియలు నిర్వహించారు.

**కేశవులు, మాణిక్య శాస్త్రి విగ్రహాల ఏర్పాటు**

1947 ఆగస్టు 15న స్వాతంత్ర్య ం సిద్ధించినప్పటికీని, తీవ్ర నిర్బంధం లో రాష్ట్రంలో మొదటగా ధర్మపురిలో తన ఇంటిపైజాతీయ జెండా ఎగురవేసి బావి తరాల్లో స్ఫూర్తి నింపిన గొప్ప వ్యక్తి కె.వికేశవులు, ఆయనతో పాటు పాల్గన్న మాణిక్య శాస్త్రి జ్ఞాపకాలకు గుర్తుగా...ఆనాటి త్యాగ ధనుల జీవితాలు భావి తరాల వారికి స్ఫూర్తిని కలిగించాలని, కేశవులు మాణిక్య శాస్త్రి విగ్రహాలను క్షేత్రంలో ఏర్పాటు చేస్తానని మంత్రి ఈశ్వర్ హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

# బట్టకాల్చి మీదేస్తున్న బిజెపి నేతలు

కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డితో పాటు కవిత యాగానికి హాజరయ్యారు. అనంతరం విలేకరులతో కవిత మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నాకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. కేసీఆర్ బిడ్డను బద్నాం చేస్తే కేసీఆర్ భయపడుతారేమో అని చూస్తున్నారని, ఇది వ్యర్థ ప్రయత్నమే తప్ప ఇలాంటి వాటికి కేసీఆర్ భయపడరన్నారు. ఏ విచారణ అయినా కేంద్రం చేసుకోవచ్చని చెప్పారు. లిక్కర్ స్కామ్ పై ఏ దర్యాప్తు సంస్థతో అయినా విచారణ చేయించినా తాము సహకరిస్తామన్నారు. ఇటువంటి ఆరోపణలకు, విమర్శలకు తాము భయపడే ప్రసక్తే లేదన్నారు. ప్రశ్నించే వాళ్లపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. బీజేపీ ఎంపీ తనపై చేసిన ఆరోపణలన్నీ నిరాధారమైనవని చెప్పారు. తమను మానసికంగా ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు ఎప్పటికీ సఫలం కావన్నారు. బీజేపీ పాలసీలను ప్రశ్నిస్తున్నందుకే తమను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం దేశంలో కక్షపూరిత రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపించారు. కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే తన పేరును లిక్కర్ స్కామ్ లో తెరపైకి తీసుకొచ్చారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బీజేపీ



తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమన్నారు. తాను మానసికంగా కుంగిపోతానని అనుకుంటున్నారని,కానీ ఆరోపణలను సహించేది లేదన్నారు. బిల్కిస్ బానో, ఇతర అంశాలపై కేంద్రాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బిల్కిస్ బానో, ఉద్యోగాలు లాంటి విషయాలపై జవాబు చెప్ప కుండా, ప్రతిపక్షాల మీద ఇలాంటి ఆరోపణలతో బురద చల్లాలనే వైఖరి బాగాలేదు.. దీన్ని ప్రజలంతా గమనించాలన్నారు. కేంద్రంపై పోరాటంలో వెనక్కి తగ్గేది లేదన్నారు. కేసీఆర్‌ను మానసికంగా వేధించాలంటే తెలంగాణ ప్రజలు ఒప్పుకోరన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాం.. ఎవరికీ భయపడేది లేదన్నారు. కేసీఆర్ కుమార్తెను కాబట్టే నా పైనా ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎంత ఒత్తిడి చేసినా వెనక్కి తగ్గేది లేదని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలోనూ కేసీఆర్‌పై అనేక ఆరోపణలు చేశారని, మొక్కవోని దీక్షతో సీఎం కేసీఆర్ ఉద్యమాన్నినడిపించారన్నారు. మొక్కవోని ధైర్యంతో, మడమ తిప్పకుండా ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసిన వ్యక్తులం అన్నారు. ఇలాంటి వాటికి భయపడేది లేదని, భారతదేశం ఎలా అభివృద్ధి చెందాలి అనే కలతో, ఎజెండాతో సీఎం కేసీఆర్ గారు ముందుకెళ్తున్నారు. మేమంతా వారు చూపించిన బాటలోనే నడుస్తామని, భయపడేది లేదన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ స్కాం వెనక తెలంగాణ సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యుల హస్తం ఉందని వెస్ట్ ఢిల్లీ బీజేపీ ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ చేసిన ఆరోపణలపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ తో తనకు ఏ మాత్రం సంబంధం లేదని చెప్పారు. తనను ఇబ్బంది పెట్టి సీఎం కేసీఆర్ ను భయపెట్టాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులపై గతంలో కూడా చాలా ఆరోపణలు వచ్చాయని, కానీ వాటన్నింటికి ఎప్పుడూ భయపడ లేదు. దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ సీఎం కేసీఆర్ ముందుకెళ్తున్నారని, ఆయన వెంట తామంతా ఉంటామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్, కేసీఆర్ కుటుంబ సభ్యులు ఎలాంటి వారో తెలుసన్నారు. కొన్ని ఏజెన్సీలను, మీడియా సంస్థలను వాడుకుని తమను టార్గెట్ చేయాలనుకుంటున్నారని ఆరోపించారు. ఢిల్లీలోని ఒబెరాయ్ హోటల్‌లో ఢిల్లీ డిప్యూటీ సీఎం, ఎక్సైజ్ శాఖ మంత్రి మనీశ్ సిసోడియాతో కేసీఆర్ కుటుంబసభ్యులు భేటీ అయ్యారని, అక్కడే వారికి డీల్ కుదిరిందని బీజేపీ ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఆరోపించారు. ఢిల్లీ ఒబెరాయ్ హోటల్లో ఆరు నెలల పాటు సూట్ రూం బుక్ అయి ఉందని ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ తెలిపారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, సిసోడియా, ఎక్సైజ్ కమిషనర్, లిక్కర్ మాఫియాకు చెందిన వ్యక్తులు, ఎక్సైజ్ అధికారులు హోటల్ రూంలో భేటీ అయి డీల్ గురించి చర్చలు జరిపారని ఆరోపించారు. 'తెలంగాణలో లిక్కర్ మాఫియాకు చెందిన ఓ వ్యక్తి ఏర్పాటు చేసిన ప్రైవేటు విమానంలో కేసీఆర్ కుటుంబ సభ్యులు ఢిల్లీ వచ్చేవారు. ఒబెరాయ్ హోటల్లో సూట్ రూం బుక్ చేసింది కూడా ఈ లిక్కర్ మాఫియా వ్యక్తే. ఢిల్లీ సీఎం కేజ్రీవాల్, డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియాతో కలిసి ఆయనే ఈ పాలసీని రూపొందించారు. పంజాబ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్లో ఇదే లిక్కర్ పాలసీ అమలవుతోంది' అని వర్మ చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, ఢిల్లీ ఎల్1 లైసెన్స్ హోల్డర్లు, తమ వ్యక్తులను ఢిల్లీలో ఏర్పాటు చేసుకున్నారని పర్వేశ్ వర్మ ఆరోపించారు. డీల్‌లో ఫస్ట్ ఇన్ స్టాల్మెంట్ కింద సిసోడియాకు రూ. 150 కోట్లు ఇచ్చారని, తెలంగాణ నుంచి వచ్చిన వారే ఈ సొమ్మును ముట్టజెప్పారని తెలిపారు. 'ఎల్1 కమిషన్ ముందుగా మేము తీసుకుంటాం. లాభాలూ తీసుకుంటాం. ఆ తర్వాతే మీరు తీసుకోవాలి' అని సిసోడియా డీల్ కుదుర్చుకున్నట్టు ఆయన చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులతో భేటీ అయ్యారా? లేదా? ఒబెరాయ్ హోటల్ లో వారిని కలిశారా లేదా? అనే ప్రశ్నలకు సిసోడియా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సిసోడియా కోర్టు ముందు నిజాలు ఒప్పుకుని, ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. అంతకుముందు.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని ఎలిమినేడు గ్రామంలో టీఆర్ఎస్ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో చండీయాగం నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో మంత్రులు మల్లారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో పాటు ఎమ్మెల్సీ కవిత కూడా పాల్గొన్నారు. ఢిల్లీ మద్యం విధానంలో తనపై నిరాధారణమైన ఆరోపణలు చేసిన బీజేపీ నేతలపై నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరువు నష్టం దావా వేయనున్నారు. బీజేపీ ఎంపీ పర్వేష్ వర్మ, మాజీ ఎమ్మెల్యే మంజిందర్ సిర్సాపై పరువు నష్టం దావా వేయడంతో పాటు నిరాధార ఆరోపణలు చేసినందుకు వ్యతిరేకంగా ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వాలని కవిత కోర్టును ఆశ్రయించ నున్నారు. ఇప్పటికే న్యాయ నిపుణులతో కవిత చర్చలు జరుపుతుండగా.. తర్వాత కోర్టును వెళ్లనున్నారు. దేశవ్యాప్తంగా కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శంచారు. బీజేపీ తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమన్నారు. తాను మానసికంగా కుంగిపోతానని అనుకుంటున్నారన్నారు. బట్టకాల్చిమీద వేయడం బీజేపీ పని విమర్శించారు.

## హిందూ కార్టూనిస్ట్ సురేంద్రకు శేఖర్ అవార్డు

హైదరాబాద్,ఆగస్ట్22: హిందూ దినపత్రిక కార్టూనిస్ట్ సురేంద్ర 2022 సంవత్సరానికి గాను శేఖర్ స్మారక అవార్డును అందుకున్నారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో సురేంద్రకు అవార్డు, ప్రశంసాపత్రం, రూ. 10వేల నగదును బహూకరించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ పొలిటికల్ కార్టూన్ అనగానే శేఖర్ గుర్తుకు వస్తారని, ఆయన కార్టూన్లకు ఆ శక్తి ఉందన్నారు. కార్టూనిస్టుగా మాత్రమే కాకుండా ఒక ఆర్గనైజర్‌గా యాక్టివిస్టుగా, రచయితగా శేఖర్ బహుముఖ పాత్ర పోషించారని కొనియాడారు.శేఖర్ పేరుతో ఇస్తున్న ఈ అవార్డు, తనకు ప్రభుత్వాలు ఇచ్చిన అవార్డు కంటే గొప్పదని వ్యాఖ్యానించారు. కార్టూనిస్ట్ సీనియర్ కార్టూనిస్టులు శంకర్, నర్సింహం, మృత్యుంజం, నారు, రాకేష్, అవినాష్, జేవీ తదితరులు శేఖర్‌తో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. శేఖర్ కుటుంబ సభ్యుల తరఫున శేఖర్ కుమారుడు తనయుడు కార్టూనిస్ట్ సురేంద్రకు సన్మానం చేసి అవార్డును బహూకరించారు. పాత్రికేయులు క్రిష్ణ, ఆసరి రాజు, సాయి, శివ, మహేందర్ పాల్గొన్నారు.

## కవిత ఇంటి ముట్టడికి బీజేవైఎం కార్యకర్తలు యత్నం

**ఎమ్మెల్సీ కవిత ఇంటి దగ్గర ఉద్రిక్త పరిస్థితి**

హైదరాబాద్,ఆగస్ట్22: ఎమ్మెల్సీ కవిత ఇంటి దగ్గర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లోని కవిత ఇంటి ముట్టడికి బీజేవైఎం కార్యకర్తలు యత్నించారు. వీరిని పోలీసులు అడ్డుకోవటంతో అక్కడే రోడ్డుపై బైఠాయించారు. వారిని అరెస్ట్ చేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో బీజేవైఎం కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న కవిత.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాం కేసుపై రాష్ట్ర సర్కార్ విచారణ చేపట్టాలని డిమాండ్? చేశారు. ఈసందర్భంగా బీజేవైఎం నాయకుడు గౌతమ్ రావు మాట్లాడుతూ.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవిత పేరు వినిపిస్తోంది. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేయాలి. ఎమ్మెల్సీ పదవి నుంచి కవితను తొలగించాలి. విచారణ కు సహకరించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతుంటే.. ఢిల్లీలో లిక్కర్ టెండర్లలో కవిత అవినీతికి పాల్పడింది. దీనికి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్? వెంటనే రాజీనామా చేయాలని గౌతమ్ రావు డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవిత ఇంటి ఎదుట నిరసన తెలుపు తుంటే.. పోలీసులు తమ పట్ల దారుణంగా వ్యవహరించి కొట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## విమోచన దినం నిర్వహించకుంటే ఒరిగేదేమిటి?


**సెప్టెంబర్ 17 జెండా ఎగురేయకపోతే ఏమిటి?**
**ఎమ్మెల్యే గ్యాదరి కిశోర్ వివాదస్పద వ్యాఖ్యలు**

హైదరాబాద్,ఆగస్ట్22: సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించకపోతే వచ్చే నష్టం ఏముందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ప్రశ్నించారు. సెప్టెంబర్ 17 న జెండా ఎగరేస్తే ఏంటీ ?



ఎగరేయకపోతే ఏంటీ ? మొన్నటివరకు మీరు జాతీయ జెండా ఎగురవేశారా ? ఆర్ఎస్ఎస్ కార్యాలయంలో 2000 వరకు జాతీయ జెండానే ఎగురవేయలేదని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజలు మతాలకు అతీతంగా అన్నదమ్ముల్లాగా కలిసి ఉంటున్న రాష్ట్రంలో బీజేపీ చిచ్చు పెట్టాలని చూస్తోందని ఆరోపించారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం అడ్డుపడుతోందని గాదరి కిషోర్ అన్నారు. కాళేశ్వరానికి జాతీయ హోదా ఇవ్వకపోవడంతో సహా మిషన్ భగీరథకు నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. తెలంగాణలో వరదలొస్తే పట్టించుకోని కేంద్రం.. గుజరాత్ కు మాత్రం ముందస్తు నిధులు ఇచ్చిందని ఆరోపించారు. బీజేపీ నేతలు తమ ఆత్మగౌరవాన్ని అమిత్ షా కాళ్ల దగ్గర పెట్టారని విమర్శించారు. మత విద్వేషాలు రెచ్చగొట





ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు, తెలుగు విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ కిషన్ రావు కు పూల పరిమళం పుస్తకాన్ని అందజేస్తున్న పుస్తక రచయిత, జర్నలిస్టు, విరసం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ కోడం కుమారస్వామి.



లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో రఘునాథ్ పల్లిలో పురాతనమైన ప్రసిద్ధి చెందిన మహాదేవ స్వామి దేవాలయానికి రీజియన్ 2 రీజియన్ ఛైర్మెన్ లయన్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ తల్లిదండ్రులు కీ.శే. గంగిశెట్టి చిరంజీవులు సువర్ణ ల జ్ఞాపకార్థం హుండీ బహుకరణ. పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ అధ్యక్షుడు కుతటి ఉప్పలయ్య, రఘునాథపల్లి అధ్యక్షుడు కూరెల్లి ఉపేందర్, మహాదేవ స్వామి దేవాలయం, రఘునాథపల్లి, చైర్మన్ లయన్ కూరెల్లి పెద్ద ఉపేందర్.

## హుజురాబాద్ నూతన ఎంఈఓను సన్మానించిన ట్రస్మా నాయకులు

**హుజూరాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** హుజురాబాద్ మండల నూతన



విద్యాశాఖ అధికారి కేతిరి వెంకట నర్సింహా రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల బోకేతో సన్మానించిన ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం. ఈ కార్యక్రమంలో ట్రస్మా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోరెం సంజీవ రెడ్డి, హుజురాబాద్ మండల అధ్యక్షులు బద్దుల రాజుకుమార్, కార్యదర్శి పరెడ్డి రవీందర్ రెడ్డి, కోశాధికారి దాసరి కోటేశ్వర్, జిల్లా నాయకులు ప్రసాద్, రవీందర్, సతీష్, విజయపాల్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



వెస్ట్ మేడిపల్లి విద్యుత్ సెక్షన్ లో ఇబ్రహీంపట్నం మండలం అసిస్టెంట్ ఇంజనీరుగా గత కొద్ది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ బదిలిపై వెళ్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ సుంక త్రిమూర్తి ని సన్మానించిన మండల తెలంగాణ జనసమితి పార్టీ అధ్యక్షులు కంతి రమేష్. పాల్గొన్నఆఫీస్ సిబ్బంది, లైన్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, లింగారెడ్డి, నందగోపాల్ తదితర రైతులు



కరీంనగర్ లో మెగాస్టార్ చిరంజీవి 66 వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక తెలంగాణ చౌక్ లో చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలు.









జగిత్యాల శాతవాహన యు.పి.యస్. వాణి నగర్ లో 75 వ వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన అలిశెట్టి రాజగోపాల్, ప్రిన్సిపాల్ గుండేటి గంగాధర్ లు. పాల్గొన్న స్కూల్ డైరెక్టర్ వనమాల గంగాధర్, రజని మేడమ్, టీచర్లు లిఖిత, అరుణ, తరుణి, శ్వేత, పోషకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.

## హుజూరాబాద్‌లో ఘనంగా గెల్లు జన్మదిన వేడుకలు

**హుజూరాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** ఉస్మానియా ఉద్యమ కెరటం టిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ గారి జన్మదిన సందర్భంగా ఈరోజు హుజరాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇన్చార్జ్ తొగరు శివకృష్ణ ఆధ్వర్యంలో టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు విడపు అనురాగ సమక్షంలో భారీ కేకును కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ గందె రాధిక హాజరయ్యారు. అలాగే వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు రమ, లావణ్య, ఎంపిటిసిలు, సర్పంచులు, యూత్ నాయకులు, టిఆర్ఎస్వి నాయకులు సుంకనపల్లి రాము, భాష బోయిన శ్రావణ్, కుమార్, అజయ్, వినయ్, దీప్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలు

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 22 ( ప్రజామంటలు):** స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ....జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్ష కొండ లో స్వతంత్ర భారత వజ్రోత్సవ ముగింపు వేడుకలు జరిగాయి. ప్రతి విద్యార్థి దేశభక్తిని కలిగి వుండాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రదర్శించ బడిన దేశభక్తి గేయాలు, నృత్యాలు, మోనో యాక్షన్ లు అలరించాయి. పద్నాలుగు రోజులుగా పాఠశాలలో అనేక కార్ర్యమాలు ఆటల పోటీలు, వ్యాస రచన, ఉపన్యాస, దేశ భక్తి సంభందిత గేయాలు, నృత్య పోటీలు, స్వాతంత్ర్య సమరయోధుల ఫోటో ఎగ్జి బిషన్, మొక్కలు నాటడం వంటి కార్ర్యమాలను విజయవంతగా



నిర్వహించడం జరిగిందని వాటిలో పాల్గొన్న ప్రతి అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ఉపాధ్యాయుడికి, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

## జిల్లా స్థాయిలో ఉపాధ్యాయుల కవి సమ్మేళనం

**జనగామ అగస్టు 22 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రం చేపట్టిన స్వాతంత్ర వజ్రోత్సవ ద్విసప్తాహ ముగింపు వేడుకలలో భాగంగా జిల్లా స్థాయిలో ఉపాధ్యాయుల కవి సమ్మేళనం జిల్లా విద్యాశాఖ జనగామ ఆధ్వర్యంలో సెయింట్ మేరీస్ పాఠశాల వేదికగా నిర్వహించారు. జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి ఉపాధ్యాయులు హాజరయ్యారు. మండలాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు మూడు భాషలలో తమ కవితలను వినిపించారు. ప్రదర్శించిన కవితల నుండి అత్యుత్తమమైన కవితలను జిల్లాస్థాయిలో న్యాయనిర్ణేతలు ఎంపిక చేసారు. జిల్లా స్థాయి విజేతల పేర్లను జిల్లా విద్యాశాఖ అధికారి కె రాము ప్రకటించారు.తెలుగు విభాగం నుండి నలుగురు డాక్టర్ వి. సదానందం, పానుగంటి రామ్మూర్తి, తిరునగరి వకుల, కొట్టే శ్రీలత, ఇంగ్లీష్ విభాగం నుండి డాక్టర్ పద్మజ, అమర్నాథ్, హిందీ విభాగం నుండి పి.అనిత, తస్లీమా ఫాతిమాలు ఎంపిక చేయబడ్డారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కల్నల్ డాక్టర్ బిక్షపతి పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీలలో కన్వీనర్ మల్లికార్జున్ వ్యవహరించారు.



న్యాయనిర్ణేతలుగా శ్రీనివాసరావు,పెట్లోజు సోమేశ్వరాచారి, కొలిపాక బాలయ్య, అయిలా సోమ నరసింహాచారి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ సమావేశంలో సీఎంవో నరసింహారావు, ఎఎంఒ శ్రీనివాస్,. ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సైకాలజిస్ట్‌లకు ఉత్తమ సేవా పురస్కారం

**కరీంనగర్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** భారత స్వతంత్ర వజ్రోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ నిర్వహించిన ఆజాది కా అమృత్ మహోత్సవ వేడుకలలో భాగంగా అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షుడు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మానసిక రంగంలో విశేష కృషి చేస్తున్న వారి సేవలకు గుర్తింపుగా పలువురు సైకాలజిస్ట్ లను ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ప్రముఖ సిని నటుడు ఆలీ చేతుల మీదుగా ఉత్తమ సామజిక సేవ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ పురస్కారాలు అందుకున్న వారిలో టి.కేశవ్ కుమార్, ఏ.సుధాకర్, బి.నీరజ, జి.అనిల్ కుమార్, సి.హెచ్.సుబ్బా రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అద్యక్షుడు సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ. కరీం మాట్లాడుతూ.... కరోనా కష్ట కాలంలో మానసిక నిపుణులు అందించిన సేవలు ఎంతో గొప్పవని వారి సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలు ప్రదానం చేయడం ఎంతో గౌరవం అని, రానున్న రోజుల్లో మానసిక నిపుణుల సేవలు మరింతగా ఉపయోగ పడుతాయని అన్నారు. ఈ



సందర్భంగా సిని నటుడు ఆలీ సైకాలజిస్ట్ సేవలను, అవార్డులు అందుకున్న వారిని అభినందించారు.



హుస్నాబాద్ పట్టణ నూతన సీ.ఐ.గా బాధ్యతలు చేపట్టిన ఎర్రోళ్ల కిరణ్ కుమార్



మల్లాపుర్ మండలం కుస్తాపూర్ లో 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ముగ్గుల పోటీలో గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు ప్రధానం చేశారు. పాల్గొన్న సర్పంచ్ సరికేల లక్ష్మి మహిపల్, ఉప సర్పంచ్ దంతాల సాయి ప్రసాద్, సెక్రెటరీ, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, ఐకేపీ వివోఎలు, లీడర్లు గ్రామ ప్రజలు



రఘునాథపల్లి మండల కేంద్రం నుండి హైదరాబాదులోని ఎల్బి స్టేడియంలో నిర్వహించిన వేడుకలకు బయలుదేరి వెళ్ళి, పాల్గొన్న నియోజకవర్గ నేతలు... జిల్లా రైతుబంధు సభ్యుడు మారుజోడు రాంబాబు, స్టేషన్ఘన్పూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్లు, గంగిడి నరసింహారెడ్డి, చీమలపాటి రవీందర్ తదితరులు

## అడ్డగట్ల రవీందర్‌కు డాక్టరేట్

### సత్కరించిన పద్మశాలి సేవా సంఘం

**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** జగిత్యాల పద్మశాలి సేవా సంఘం



ఆధ్వర్యంలో అడ్డగట్ల రవీందర్ కు డాక్టరేట్ (బయోకెమికల్ ఇంజనీరింగ్) లో మరియు అష్టలక్ష్మి నగర్ కు చెందిన చంద్రశేఖర్ మోతే చేరువు జలాశయంపై చేసిన అధ్యయనం పై డాక్టరేట్ పొందినారు. వీరిని సత్కరించిన పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు ఆకుబత్తిని (గౌరీ) శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తాటిపాముల వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు చింతకింది రవిచందు, సహాయ కార్యదర్శి భోగ రాజు, కోశాధికారి మానపురి శ్రీనివాస్, డైరెక్టర్లు గణేష్ , స్వరాజ్యలక్ష్మి, మ్యాన శబరి, రమేష్, రాజేశ్, రాజేందర్ మరియు భక్తులు.

## ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థికి అభినందన



**కథలాపూర్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** కథలాపూర్ మోడల్ స్కూల్ కు చెందిన ఉషాకోల హర్షవర్ధన్ అనే విద్యార్థి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సంపాధించినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ తాటికొండ నరేష్ తెలిపారు. భూషణ్ రావు పేట గ్రామానికి చెందిన విద్యార్థి హర్ష వర్ధన్ పదవ తరగతిలో జి.పి.ఎ. 9.8 గ్రేడ్ సాధించి ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థి హర్ష వర్ధన్ ను ప్రిన్సిపల్ టి.నరేష్ శాలువా కప్పి ఘనంగా సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.

## మేకలమండి స్కూల్‌లో వజ్రోత్సవ ముగింపు వేడుకలు

**సికింద్రాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ మేకలమండి ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో సోమవారం స్వాతంత్ర వజ్రోత్సవ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా మంచుకొండ ఫౌండేషన్ ఆద్వర్యంలో స్కూల్ విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్, టై, బెల్టు, బ్యాడ్జీలను అందచేశారు. కార్యక్రమంలో మంచుకొండ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ మంచుకొండ ప్రకాశం, అతిథులు ట్రస్టీలు అనిత, వరుణ్ కుమార్, హెడ్మాస్టర్ మల్లికార్జున్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## మెట్ పల్లి బెస్త సంఘం ఎన్నికలు

**మెట్ పల్లి ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** మెట్ పల్లి బెస్త సంఘం వారి ఆధ్వర్యంలో సంఘ భవనంలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలు మత్స్య



పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు పర్రె శంకర్ సమక్షంలో జరిగిన ఎన్నికల్లో మెట్ పల్లి బెస్త సంఘం నూతన అధ్యక్షుడిగా పారిపెల్లి కిషన్, ఉపాధ్యక్షులు మానకాల చిన్నయ్య, సెక్రెటరీ మానకాల పోశయ్య, సహాయ కార్యదర్శి పారి పెల్లి శంకర్, కోశాధికారిగా పర్రె సురేష్, పలువురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. ఈ కార్యక్రమంలో బెస్త సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జి.జె.సి. లో ఘనంగా డైమండ్ జూబ్లీ ఫ్రీడం సెలబ్రేషన్స్

**జనగామ అగస్టు 22 (ప్రజామంటలు):** విద్యార్థులందరూ పట్టుదల, కృషి, క్రమశిక్షణతో ఉన్నప్పుడు మాత్రమే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని జనగామ



డిఐఈఓ బైరి శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ధర్మకంచలో రెండు వారాల పాటు నిర్వహించిన ఫ్రీడమ్ సెలబ్రేషన్స్ ముగింపు కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిడిసి చైర్మన్ గట్టు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... విద్యార్థులు నిజాయితీ, క్రమశిక్షణ కలిగి ఉండాలని కోరారు. విజేతలకు బహుమతులను అందించడమే కాకుండా ఇక ప్రతి విషయంలో విజయం సాధించిన వారికీ బహుమతులు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇంచార్జి ప్రిన్సిపాల్ సేతి నందిని పటేల్ గత రెండు సంవత్సరాల నుండి స్పోర్ట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉదయ్ కిరణ్ కి 5 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్, మరిపెల్ల రవిప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

### ఫ్రీడమ్ కప్ టోర్నీలో కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

**వేలేరు ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** విద్యార్థినీలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, నోడల్ ఆఫీసర్



మహేష్ నాయక్ అన్నారు. ఈ నెల 18న నిర్వహించిన మండల స్థాయి ఫ్రీడమ్ కప్ టోర్నమెంట్ లో భాగంగా ఖో, ఖో బాలికల విభాగంలో ప్రథమ బహుమతి, కబడ్డీ బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి,100 మీటర్ల రన్నింగ్ పోటీలో ద్వితీయ బహుమతులను కేజీబీవీ విద్యార్థులు సాధించారు. ఈసందర్భంగా వారు విజేతలకు బహుమతులు అందజేసి, క్రీడలల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన కేజీబీవీ విద్యార్థినిలను అభినందించారు. కార్యక్రమంలో కేజీబీవీ పీఈటి కిరణ్మయి,ఊర్మిళ, సునిత, సీఆర్పీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మానవహక్కులు తెలిసుండాలె

### స్టేట్ హెచ్.ఆర్.సీ. ప్రెసిడెంట్ చంద్రమౌళి

**సికింద్రాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** మానవ హక్కుల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఇందుకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్స్ కృషి




చేస్తున్నాయని స్టేట్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ డా.వై.చంద్రమౌళి అన్నారు. సోమవారం ముషీరాబాద్ లో జరిగిన కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రాజ్యాంగంలో పొందుపరిచిన మానవ హక్కులకు భంగం కలిగినప్పుడు బాధితులు ఫిర్యాదు చేయాలని, ఇందుకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెచ్.ఆర్. సీ ఫౌండర్ సెక్రటరీ ఎం. శ్యాంప్రసాద్, మాధవి, తెలంగాణ ప్రతినిధులు షరీఫ్, నవీన్ కుమార్, అడ్వకేట్ సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మెగ్వాల్ హత్యపై ప్రధాని మోడి మౌనం

### మనువాదానికి నిందితులకు మద్దతు పలకడమే

**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** రాజస్థాన్ లో కుల హత్యకు గురైన ఇంద్ర మేగ్వాల్ విషయంలో ప్రధానమంత్రి మౌనం వహించడాన్ని నిరసిస్తూ ఆగస్టు 23 న జాతీయ స్థాయిలో విద్యా సంస్థల బంద్ కు నిర్వహిస్తున్నామని, అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలు స్వచ్ఛందగా బంద్ పాటించి సహకరించాలని మోచి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజమౌళి, లంబాడి హక్కుల నాయకులు డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ విజ్ఞప్తి చేశారు. ఇంద్ర మేగ్వాల్ హత్యను నిరసిస్తూ జనగామ జిల్లా కేంద్రంలో నెహ్రూ పార్క్ నుండి అంబేద్కర్ విగ్రహాఃడ వరకు ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎం.ఎస్.పి. జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ అధ్యక్షతన నల్లజెండాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు మాట్లాడుతూ.... దేశాన్ని పాలిస్తున్న ప్రధానమంత్రికి దళితుల పట్ల ఏ మాత్రం సానుభూతి లేదని అన్నారు. అంటరానితనాన్ని నిర్మూలన కోసం చేసిన చట్టాలను మోడీ ప్రభుత్వం సరిగ్గా అమలు చేయకపోవడం వల్ల రాజస్థాన్ లో దళిత విద్యార్థి ఇంద్ర మేగ్వాల్ హత్య జరిగిందని అన్నారు. ఇంద్ర మేగ్వాల్ హత్య మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరి హృదయాన్ని కదిలిస్తే ప్రధానమంత్రి మాత్రం హృదయం లేని వ్యక్తిగా మౌనంగా ఉన్నారని అన్నారు. ప్రధానమంత్రి మౌనం వహించడం అంటే నిందితులకు కొమ్ముకాస్తున్నట్లే ఉందని అన్నారు. మోడీ అధికారం చేపట్టిన ఈ ఎనిమిది ఏండ్లలో దళితుల మీద హత్యలు పెరిగాయని అన్నారు. తక్షణమే ప్రధానమంత్రి స్పందించి ఇంద్ర మేగ్వాల్ కుటుంబాన్ని సందర్శించాలని, నిందితులకు జీవిత ఖైదు విధించాలని, కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేసారు. వీటి సాధన కోసం ఆగస్టు 23 న జాతీయ స్థాయిలో కేజీ నుంచి పీజీ వరకు ఉన్న అన్ని రకాల విద్యా సంస్థల బంద్ కు పిలుపునిస్తున్నామని,ఈ బంద్ లో అన్ని వర్గాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగల ఉపేందర్ మాదిగ, ఎమ్మార్పీ ఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ అన్ని వర్గాల విద్యార్థులు ప్రజలు, ప్రభుత్వ విద్యాసంస్థల సిబ్బంది, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు అండగా నిలవాలని, స్వచ్ఛందంగా బంద్ పెట్టి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు






పత్రి నరసింహులు,ప్రజా సంఘాల నాయకులు జి. కృష్ణ, ఎంఆర్పిఎస్ జనగామ జిల్లా కోకన్వీనర్లు ఇనుముల అనిల్ మాదిగ, బొట్ల మహేష్, ఎమ్మెస్పీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ చుంచు రాజు మాదిగ, ఎంఈఎఫ్ జిల్లా నాయకులు కొలిపాక సమ్మయ్య, నాయకులు గుర్రం సంసోన్, గువ్వల రవి, పాకాల కుమార్, అల్వాల రాజు, కంతి రాము, వాతల ఆగయ్య, విహెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నగేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్, జి కే ఎస్ నాయకులు జోగు కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు దడిగ సందీప్, టీజీవిపి నాయకులు వెంకటేష్, మహానాడు నాయకులు నరేష్, గద్ద సాయి తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**హుజూరాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** సోమవారం ఉదయం అందాజ 11 గంటలకు జూపాక గ్రామంలో నేరస్తుడు తాళ్ళపల్లి రాజేష్ 26 సం., తన యొక్క బఱ్ఱె ను రోజు కట్టివేసే స్తలంలో కట్టి వేయగా తన బాబాయ్/మృతుడు తాళ్ళపల్లి బిక్షపతి వ: 40 సం. రాజేష్ ని పిలిచి బఱ్ఱెను ఇక్కడ ఎందుకు కట్టేసినావురా? అని భూతులు తిట్టడంతో నేరస్తుడు తన ఇంటికి వెళ్లి ఇంట్లో నుండి కర్రను తీసుకువచ్చి బాబాయ్ బిక్షపతిని కొట్టి చంపుదామని ఇష్టం వచ్చినట్లు కట్టెతో కొట్టుతుండగా అట్టి అరుపులకు బిక్షపతి బార్య కవిత వచ్చి ఆపింది. అదే రోజు సాయంత్రం అందాజ నాలుగు గంటలకు బిక్షపతి ఉదయం జరిగిన విషయాన్ని పెద్దమనుషులకు తెలుపుటకు పోతున్న సమయంలో రాజేష్ బిక్షపతి వద్దకు వెళ్లి చేతులతో కొట్టి చంపాలనే ఉద్దేశంతో అతన్ని రోడ్డుమీద పైకి ఎత్తి కింద పడేసి చేతులతో కొడుతుండగా చుట్టుపక్కల వారు వచ్చి గొడవను ఆపినారు. తర్వాత బిక్షపతి అస్వస్థకు గురి అయి తేది: 03.08.2022 రోజున ఉదయం అందాజ 5 గంటలకు చనిపోయినాడు. బిక్షపతి బార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించగా, పోస్ట్ మార్టం నివేదిక ఆదారంగా రాజేష్ కొట్టిన దెబ్బల వల్లనే బిక్షపతి చనిపోయినాడని



తెలియడంతో సోమ వారం రోజు తాళ్ళపల్లి రాజేష్ ని అరెస్ట్ చేసి న్యాయస్థానం లో హాజరు పరచినట్లు హుజురాబాద్ ఇన్స్ పెక్టర్ అఫ్ పోలిస్ వి. శ్రీనివాస్ తెలిపారు.


# గాంధీలో కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ సక్సెస్

- ఆరోగ్యశ్రీ కింద ఫ్రీగా ఆపరేషన్
- అభినందించిన మంత్రి హరీష్ రావు

**సికింద్రాబాద్ ఆగస్ట్ 22 ( ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో మరో అరుదైన ఆపరేషన్ ను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ స్కీం కింద మొదటి సారిగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీని ఈఎన్టీ డిపార్ట్మెంట్ వైద్య బృందం నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాజారావు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన మోతేకాని నవీన్, దంపతులకు చెందిన మూడేండ్ల రుత్విక అనే పాపకు వినికిడి సమస్య ఉండగా, వైద్యులు విజయవంతంగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ నిర్వహించారు. కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలో ఈఎన్టీ వైద్య విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఏ.శోభన్బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు రతన్ కుమారి, విజయ్ కుమార్, అనిస్తిషియా ప్రొఫెసర్ మురళీదర్, అసిస్టెంట్ ప్రొపెసర్ గౌతమి, ఆడియోలాజిస్ట్ సాయికిరన్, తో పాటు ఆపరేషన్ థియేటర్ సిస్టర్లు జాస్మిన్, జ్యోతి, సుజాత, సబిత, పాల్గొన్నారు. ఈఎన్టీ మెడికల్ టీమ్కు సూపరింటెండెంట్ డా.రాజారావు అభినందనలు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ సౌకర్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆరోగ్య శ్రీ కోఆర్డినేటర్ ప్రొ.ఎస్.రాజేశ్వర్ రావు కోరారు.

**అభినందించిన మంత్రి హరీష్ రావు:**

గాంధీ ఆసుపత్రిలో మొదటిసారిగా ఆరోగ్యశ్రీ స్కీం కింద తొలి కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేసి, మూడేళ్ళ చిన్నారి వినికిడి లోపాన్ని సరిదిద్దిన గాంధీ వైద్య బృందానికి అభినందనలు అంటూ... వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి. హరీష్ రావు సోమవారం సాయంత్రం



ట్విట్టర్ లో పేర్కొన్నారు. ప్రైవేట్ లో దాదాపు రూ 15 లక్షల వరకు ఖర్చయ్యే ఈ చికిత్సను సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనం లో ఉచితంగా అందుబాటు లోకి వచ్చిందన్నారు.

# బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయండి

**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి 3 వ మహాసభలకు సంబంధించిన కరపత్రం సోమవారం నాడు ఆవిష్కరించారు. హైదరాబాద్, ఎల్ బి నగర్ బాగ్య నగర్ ఫంక్షన్ హాల్ సీరీస్ రోడ్ లో 3వ మహాసభ జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్ జిల్లా కార్యదర్శి దర్శనం వెంకటేష్ మాట్లాడుతూ అన్నారు. దేశంలో 53 శాతం ఉన్న బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా అణుగతొక్కుతున్నారని దుయ్యబట్టారు. ఈ మహాసభలలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, బీసీ సంక్షేమశాఖ ద్వారా మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, బీసీ హక్కులు సాధించ బడుతాయని అన్నారు. జిల్లాలోని ప్రతి మండలం నుండి ప్రతినిధులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో అది సాయన్న, ఆకుల శ్రీను, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## సత్య సాయి సేవా సమితి దాత్రుత్వం ప్రశంసనీయం

**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** నంచర్ల కేంద్రముగా నడుస్తున్న శ్రీరామ ఛారిటబుల్ ట్రస్ట్ విన్నపం మేరకు శ్రీ సత్యసాయి అభయహస్తం



సేవాసమితి జగిత్యాల మానవత్వంను పరిమలింప జేశారు. తక్షణంమే నంచర్ల గ్రామానికి చెందిన తల్లి లేని మూగ పశ్చిమట్ల రజితకు రూ. 11,500/- విలువగల పుస్తె మట్టెలు, పెళ్లి చీర, తాంబూలం, బిందె, చాప, మాణిక్యాలు మరియు 50 కె.జి. ల బియ్యం, రూ. 2500/- లను ఎలగందుల సుధాకర్, రాజశ్రీ శ్రీనివాస్, ముత్యపు లక్ష్మి నారాయణ, పాలైపు భూమేష్, రేగొండ సతీష్ అందించారు. ఈ కార్యక్రమలో శ్రీరామ ఛారిటబుల్ ట్రస్ట్ గౌరవ చైర్మన్ చేపూరి లక్ష్మణ్ గౌడ్, ట్రస్ట్ బాధ్యులు పోచంపల్లి కొమురయ్య, బలిజపల్లి భూమయ్య మరియు నంచర్ల గ్రామస్థులు రంగు ప్రభాకర్ గౌడ్ పాల్గొని సత్యసాయి సేవా సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. వీరి ప్రేరణతో ట్రస్ట్ ద్వారా రజితకు వేలాది రూపాయలు సమకూరడం గమనార్హం.

## విద్యాసంస్థల బంద్‌కు సహకరించాలని డిఈఓకు వినతి

### ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యా సంస్థలు సహకరించాలి

**జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** రాజస్థాన్ లో కుల హత్యకు గురైన ఇంద్రకుమార్ మెగ్వాల్ ఘటనకు నిరసనగా రేపు విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నామని అందరూ సహకరించాలని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా




కన్వీనర్ దూమాల గంగారాం కోరారు. ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు గడిచినా దళితుల జీవితాల్లో ఇంకా అంటరానితనం పోలేదన్నారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఒక ప్రభుత్వ పాఠశాలలోని బావిలోని నీటిని తగిన దళిత విద్యార్థిని అక్కడి ఉపాధ్యాయుడు కులంపేరుతో విచక్షణముగా కొట్టాడని దీంతో ఆ విద్యార్థి మృతి చెందాడన్నారు. ఈ సంఘటనను నిరసిస్తూ ఈ నెల 23 న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చారని స్థానిక విద్యాసంస్థల యాజమాన్యం సహకరించాలని గంగారాం కోరారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జకి సతీష్, జిల్లా ప్రచార కార్యదర్శి బొనగిరీ కిషన్, సోషల్ మీడియా జిల్లా ఇంఛార్జి సురుగు శ్రీను జగన్ యువసేన జిల్లా ఇంఛార్జి బోల్లే అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 75వ భారత స్వాతంత్ర దినోత్సవ ముగింపు వేడుకలు

**ఇబ్రహీంపట్నం ఆగస్టు 22 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వరకు స్కూల్







పిల్లలతో 150 మీటర్ల జెండాతో ర్యాలీ జరుపనైనది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, ఎంపీటీసీ తిమ్మని రాములు, వార్డు మెంబర్స్, డాక్టర్ వనజ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, కస్తూర్బా ప్రిన్సిపాల్, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఎంపిపిఎస్ ప్రధాన ఉపాధ్యాయులు, ఎంపిడిఓ ప్రభు, అంగన్వాడి టీచర్స్, ఆశా వర్కర్స్. యువజన నాయకులు, యూత్ గ్రామ ప్రజలు, కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



జగిత్యాల జిల్లా మేడిపల్లి మం. జాగిర్ కొండాపూర్ కు చెందిన చిట్యాల అశోక్ (37) గ్రామ శివారు కెనాల్ లో పడి మృతి చెందగా మృతదేహం సోమవారం జగిత్యాల రూరల్ మండలం చల్ గల్ శివారు వైకుంఠ ధామం వద్ద కెనాల్ లో లభ్యం. మృతుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడా లేదా ప్రమాదవశాత్తు జారిపడ్డాడా? అనే విషయాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# జనగామ జిల్లాలో మెరుగైన వైద్య సేవలు

### సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు

**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో సఫలికృతులౌతులయ్యామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. డీసీహెచ్ఎస్, సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం అయిన సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. గడిచిన సంవత్సరంలో అనుకున్న ప్రగతి సాధించామని అన్నారు. లెవల్ 2 ట్రామాకేర్ మెడికల్ కాలేజ్ హాస్పిటల్, డెడికేటెడ్ పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ అదనంగా మరో అయిదు డయాలసిస్ మిషన్ మోడల్ మార్చురీలు, రేడియాలజీ హబ్, టి. డయాగ్నోస్టిక్స్ వచ్చాయని అన్నారు. దాదాపు ఇరవై మంది గుండె జబ్బు గలవారికి సుమారు నలభై అయిదు వేల రూపాయల ఇంజెక్షన్ ఒక్కొక్కరికి ఇచ్చి ప్రాణాలు కాపాడమని తెలిపారు. ముప్పై ఆరు మందికి నీ రిప్లేస్మెంట్ ఆపరేషన్లు చేయించామని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య, జిల్లా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, స్టేషన్ ఘనపూర్ డాక్టర్ తాటి కొండ రాజయ్య, జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, జిల్లా ప్రజా ప్రతినిధు లకు సహకరిం చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. అత్యుత్తమమైన సేవలందిస్తున్న వైద్య బృందం, డాక్టర్లు, సిస్టర్స్, పారా మెడికల్ స్టాఫ్, శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బందికి సుగుణాకర్ రాజు ధన్యవాదాలు తెలిపారు.



# కళలకు కాణాచి శ్రీ త్యాగరాయగాన సభ

### మరోసారి ప్రెసిడెంట్ గా కళా జనార్ధనమూర్తి

**సికింద్రాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** శ్రీ త్యాగరాయ గాన సభ



రెండు తెలుగు రాష్ట్రాలలో కళలకు నిలయంగా మారి ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకుందని, దీనిని మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుతామని మరోసారి సభ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కళా జనార్ధన మూర్తి పేర్కొన్నారు. ప్రస్తుతం కళా సంస్థలకు నాలుగు హాల్స్ ఉచితంగా ఇవ్వటం, వివాహాలకు ఆర్థికంగా వెనుకబడిన కులాలకు కల్యాణ వేదిక ను అందించటం, ఉచిత సంగీత, నృత్య శిక్షణలు కొనసాగుతాయని ఆయన ప్రకటించారు. శ్రీ త్యాగరాయ గాన సభ కు ఐదేళ్ల పదవీకాలం పూర్తి కాగా, నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరుగగా పోటీ లోఎవరూ లేకపోవటంతో జనార్ధన మూర్తి ప్యానెల్ గెలిచినట్లు ఎన్నికల అధికారి పేరి వెంకట రమణ ప్రకటించారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా కళా జనార్ధన మూర్తి, ప్రధాన కార్యదర్శి గా కళా శారదాదీక్షితులు, కోశాధికారిగా కళా వీ.ఎస్.ఆర్. మూర్తి ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు గా జీ. విద్యాసాగర్, కళా సుబ్బారావు మేధా, కె. జంగంరావు గౌడ్, కళా శ్రీ మహాలక్ష్మీ, సంయుక్త కార్యదర్శులుగా కళా పద్మజ నీలిమ, చక్రపాణి తాళ్లపల్లి, ఎస్.వీ.శ్రీనివాస్ లు కాగా కార్యవర్గ సభ్యులుగా టి శంకర నారాయణ, జీ. గీతాదేవి, కళా కామేశ్వరి, బండి శ్రీనివాస్, కె.ఎస్.ఎల్. వీ. మహేశ్వరి, బి. సుజాత రాణి, కళా వెంకట సాయి పవన్, కళా వీ. ఎస్. దత్తాత్రేయ సుబ్బారావు, బండి నాగ జ్యోతి, భమిడి ఉష ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించి ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల పర్యవేక్షణ అధికారి పెరి వేంకట రమణ ఎన్నికైన నూతన ప్రధాన కార్యదర్శి కళా శారదా దీక్షితులుకు అంద జేశారు. నూతన కార్యవర్గం పదవీ కాలం ఐదేళ్లు. పదవీ ప్రమాణ స్వీకరణ అనంతరం జనార్ధనమూర్తి మాట్లాడుతూ.. ఏకగ్రీవంగా కొత్త కమిటీ ఎన్నికకు సహకరించిన అన్ని కళా, సాంస్కృతిక సంస్థల గాన సభ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖులు, సంస్థల నిర్వాహకులు గతంలో వలెనే తమ సహకారం అందివ్వాలని కోరారు.

**గానసభ పేర కొత్తగా యూట్యూబ్ ఛానల్:**
శ్రీత్యాగరాయ గాన సభలో జరిగే కార్యక్రమాలన్నీ దూరాన ఉన్నవారు వీక్షించేందుకు వీలుగా కొత్తగా యూట్యూబ్ ఛానల్ ను జనార్ధన మూర్తి ఈసందర్భంగా ప్రారంభించారు. బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన రావు మాట్లాడుతూ... అంకిత భావం తో జనార్ధన మూర్తి గత కమిటీ సభ్యులు గాన సభ ను ముందుకు తీసుకువెళుతున్నారని, కరోన కష్ట కాలం లోను గానసభ సిబ్బందికి జీతాలు చెల్లించి, ఏ ఒక్కరిని కూడ తొలగించకపోవటం గొప్ప విషయమన్నారు. పలు సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు వంశీ రామరాజు,డాక్టర్ ఎస్. పీ. భారతి తదితరులు కళా పోషకుడు విజయ కుమార్ అభినందనలు తెలిపారు.

# పాఠశాలల జిల్లా స్థాయి ఫ్రీడమ్ కప్ కబడ్డీ

### బాలుర విభాగంలో హుజూరాబాద్ మండలం ప్రథమ స్థానం

**హుజూరాబాద్ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వతంత్ర భారత వజ్రోత్సవాలు సందర్భంగా కలెక్టర్ ఆర్ వీ కర్ణన్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి పాఠశాలల జిల్లా స్థాయి ఫ్రీడమ్ కప్ కబడ్డీ బాలుర విభాగంలో హుజూరాబాద్ మండలం ప్రథమ స్థానంలో నిలిచి విజేతగా బహుమతి సాధించిన సందర్భంగా మండలంలోని పాఠశాల క్రీడాకారులను మరియు వ్యాయామ ఉపాధ్యాయులను ఎంఈఓ కేతిరి వెంకట నరసింహారెడ్డి మండల వనరుల కేంద్రం లో అభినందించారు. ఈ కార్యక్రమంలో చెల్పూర్ హెచ్ఎం సోగాల అంజయ్య, పిడి సొల్లు సారయ్య, పీఈటీ లు యేముల రవి కుమార్, తోట భాగ్యలక్ష్మి సొల్లు అనిల్, ప్రవీణ్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# తాజా – మాజీ సర్పంచుల గృహాల మధ్య మహిళ దారుణ హత్య

- బుగ్గారంలో.... మిస్టరీగా మారిన వివాహిత హత్య కేసు
- కొనసాగుతున్న పోలీస్ ఉన్నతాధికారుల విచారణ
- హత్య జరిగి ఐదు రోజులైనా ఎవరికీ అంతుచిక్కని వైనం
- అత్త గారింటి కుటుంబంపైనే అందరికీ అనుమానం
- మామ, మరిది పైననే ఎక్కువగా అనుమానాలు....

**బుగ్గారం/జగిత్యాల ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** జిల్లా జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని తాజా – మాజీ ఇద్దరు సర్పంచుల గృహాల మధ్య ఓ వివాహిత మహిళ అనుమానాస్పదంగా తీవ్రమైన చిత్రహింసలతో, తీవ్ర రక్త గాయాలతో ఈ నెల 18న గురువారం పట్టపగలు సమయంలోనే దారుణ హత్యకు గురైంది. బుగ్గారం లో ఈ వివాహిత హత్య కేసు మిస్టరీగా మారింది. గత ఐదు రోజులుగా పోలీస్ అధికారులు, ఉన్నతాధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. హత్య జరిగిన ప్రదేశంలో చిందరవందర, మృతురాలి ఒంటిపై ఉన్న తీవ్రగాయాలు, మెడలోని పుస్తెల త్రాడు మాయం కావడం చూసి మర్డర్ కేసుతో పాటు నిందితులపై నిర్భయ కేసు, దొంగ తనం కేసు కూడా తప్పదేమోనని బుగ్గారం గ్రామస్తులు సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ హత్య కేసు మిస్టరీ వీడేందుకు పోస్ట్ మార్టం రిపోర్ట్, పుస్తెల త్రాడు రికవరీ, ప్రధాన నిందితుల నేర చరిత్ర కూడా కీలకం కానున్నదని తెలుస్తోంది.

**ఈ వివాహితను అస్సలు ఎందుకు చంపారు..**

**ఇంత దారుణంగా చిత్రహింసలు పెట్టి చంపేంత అవసరం ఏమొచ్చింది?**

అని బుగ్గారం గ్రామస్తులు చీవాట్లు పెడుతున్నారు. మృతురాలు శరీరమంతా రక్త గాయాలు, అనేక చోట్ల శరీరం విపరీతంగా కమిలిపోయిన గాయాలు, మెడపై, గొంతుపై, తలపై బలమైన గాయాలు అందరినీ ఆచ్చర్యానికి గురిచేసింది. బాత్ రూమ్ వద్ద బకెట్ల పై పడి ఉన్న శవాన్ని చూసి మొదటగా అందరూ పిట్స్ వచ్చాయని, సొమ్మ వచ్చి చనిపోయిందని అనుకున్నారు. కరంట్ షాక్ తో చనిపోయిందని పుకార్లు షికారు చేశాయి. తీరా శవాన్ని బయటకు తీయగా కనిపించిన రక్తగాయాలు చూసి ఇది ముమ్మాటికీ హత్యేనని అందరూ నిర్ధారించుకొన్నారు. అత్యంత క్రూరాతి క్రూరంగా చిత్ర హింసలు పెట్టి ఆమెను తీవ్రంగా గాయపరిచిందెవరు..? ఎందుకు అంత దారుణంగా గాయపరిచారని..?? పలు విధాలుగా ప్రజలు అనుమానాలను వ్యక్తం చేశారు. ఇది ఒక్కరితో అయ్యే పని కాదని మృతురాలి తల్లిదండ్రులు, బంధువులతో పాటు బుగ్గారం, ధర్మపురి మండలాల ప్రజలు కూడా భావిస్తున్నారు. ఒంటరిగా ఉండ జూసి ఆమెపై అత్యాచారం చేసేందుకే ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉంటారని ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..?? అత్యాచారం దాడి నుండి తప్పించుకునేందుకు మృతురాలు ప్రతిఘటిస్తేనే హంతకులు చంపారేమోనని ప్రజానీకం భావిస్తున్నారు. హత్య జరిగి ఐదు రోజులైనా ఎవరికీ అంతుచిక్కని వైనంగా నెలకొంది. అత్త గారింటి కుటుంబంపైనే అందరికీ అనుమానంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతురాలి మామ, మరిది పైననే గ్రామస్తులు ఎక్కువగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు....



కుటుంబం అంతా కలిసే హత్య చేశారని మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు ఆరోపిస్తున్నారు. హత్య వెనుక కొందరి నేతల హస్తం కూడా ఉందని ప్రజలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారు. నేతల హస్తం లేనిదే ఇంత ధైర్య – సాహసాలు వారికెక్కడివని ప్రజలు అనుమానపడుతున్నారు. గత కొంతకాలంగా ఇదే నిందితులను అనుచరులుగా వాడుకొని పలు సంఘటనలకు కారకులైన నాయకులు ఎక్కడ పోయారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎక్కడో ఉండి రహస్యంగా నిందితుల పక్షాన రాజకీయంగా సహకరిస్తున్నారా... బడా నాయకులచే పైరవీలు చేస్తున్నారా... అనే కోణంలో కూడా ప్రజలు ముచ్చటిస్తున్నారు. మృతురాలు తండ్రి ఆరుగురిపై పిర్యాదు చేశారు. పోలీస్ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ప్రధాన నిందితుల్లో ఇద్దరూ నేరచరిత్ర కలిగి వివిధ కేసుల్లో ఇరుక్కున్న వారేనని తెలుస్తోంది. గత ఐదు రోజులుగా బుగ్గారం, ధర్మపురి మండలాల ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు ఈ హత్య కేసులో నిందితులు ఎవరో తేలాలని ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. పోలీస్ ఉన్నతాధికారులు ఇట్టి విచారణను మరింత వేగవంతం చేసి త్వరగా హత్యకేసు మిస్టరీని ఛేదించాలని, నిందితులు ఎవరైనా... ఎంతటివారైనా.... ఎలాంటి రాజకీయాలకు అవకాశాలు ఇవ్వకుండా చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. ఇలాంటి దారుణాలు పునరావృతం కాకుండా తగు భద్రతా చర్యలు, చట్టాల అమలు కఠినతరం చేయాలని ప్రజలు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# లయన్స్ 320ఎఫ్ జిల్లా క్యాబినేట్ ప్రమాణ స్వీకారోత్సవము

**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 320ఎఫ్ జిల్లా 7వ క్యాబినేట్ పదవీ ప్రమాణ స్వీకారోత్సవం "ప్రతిష్ఠ" పేరుతో భ్రమరాంభ కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. జిల్లా గవర్నర్ లయన్ కన్న పరశురాములు అధ్యక్షతన ఈ ఉత్సవంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం పాల్గొంటున్నారు. కోయంబత్తూర్ నివాసి ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఆర్. మదనగోపాల్ క్యాబినేట్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేశం మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగి అవసరార్తులను అవసర సమయంలో ఆదుకునే తత్వం తో ముందుకు సాగుతున్న లయన్స్ ఉన్నతులని అన్నారు. మృగరాజు వేటాడి తాను తిన్న తరువాత ఇతర జీవాలకు వద లివేసే తీరుగా లయన్స్ సభ్యులు కూడా తమ వృత్తులు చేసుకుంటూ తమ సంపద, సమయం, ప్రతిభా పాటవాలను సమాజం కోసం వెచ్చించడం అభినందనీయం అన్నారు. విద్యార్థులలో నైతిక విలువలు గుర్తించి పాటించే విధంగా తీర్చిదిద్దే క్వెస్ట్ కార్యక్రమాన్ని పాఠశాలల్లో అమలు పరిచేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. సమాజ సేవలో అగ్రగామిగా పురోగమిస్తోన్న లయన్ కన్న పరశురాములు పత్రికా రంగంలో కూడా పలువురి మన్ననలు అందుకున్నారని గుర్తుచేస్తూ ప్రశంసించారు. ఇన్స్టాలేశన్ అధికారి మదనగోపాల్ మాట్లాడుతూ విశ్వ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ లు చేస్తున్నా సేవా కార్యక్రమాలను వివరిస్తూ నాయకులుగా బాధ్యతలు చేపట్టే వారు ఆ పదవికి వన్నె చేకూర్చే విధంగా కృషి చేయాలి కానీ అలంకారప్రాయం చేయవద్దని హితవు పలికారు. పాత్రికేయుడు సంపాదకుడు సామాజికవేత్త లయన్స్ 320 ఎఫ్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు ఇటీవల గోవాలో జరిగిన సమావేశంలో గవర్నర్ గా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా ఈరోజు ఆయన క్యాబినేట్ సభ్యులు వివిధ హోదాలలో నియమితులైన 365 మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుకలో యాదాద్రి ఆలయ ఆస్థాన సిద్ధాంతి సంపత్కుమార కృష్ణమాచార్య తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకను ప్రారంభించారు, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన లయన్ నాయకులు ప్రత్యేకించి 6 జిల్లాల గవర్నర్లు జూలూరి రఘు, కమల్ కిషోర్ అగర్వాల్, సి. వేంకట నారాయణ రెడ్డి, గందాని శ్రీనివాస్,



తీగల మోహన్ రావు, రిక్కాల నారాయణ రెడ్డి, 18 మంది వైస్ జిల్లా గవర్నర్ లు అనేక మంది పూర్వ జిల్లా గవర్నర్లు పాల్గొనటం విశేషం. ఉప జిల్లా గవర్నర్లు ఎన్. వెంకటేశ్వరరావు కుందూరు వెంకట్ రెడ్డి లు ప్రమాణ స్వీకారం తర్వాత తమ అంగీకార ప్రసంగం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఏరియా లీడర్ డా. జి. బాబురావు, మల్టిపుల్ కౌన్సిల్ ఛైర్మన్ ఎం. విద్యా సాగర్ రెడ్డి, కార్యదర్శి ఎస్. రాధాకృష్ణ, జాయింట్ కార్యదర్శి ముచ్చా రాజి రెడ్డి, కోశాధికారి నాగుల సంతోష్, మల్టిపుల్ మాజీ చైర్మన్ లు డా. జి. శ్రీనివాస రెడ్డి, జే. జగన్ మోహన్ రెడ్డి, మల్టిపుల్ కోఆర్డినేటర్ లు ఆవుల గోపాల రావు, దీపక్ భట్టాచార్జీ, కే. గోవిందరాజు, వివిధ జిల్లాలకు చెందిన సీనియర్ పూర్వ జిల్లా గవర్నర్ లు కాశం అంజయ్య, డా. జి. ఆర్. లింగమూర్తి, ఎల్. విజయకుమార్ శెట్టి, పి. గోపాల్ రెడ్డి, మహేశ్ కుమార్ అగర్ వాల్, ఎన్ ఎస్ జోహార్, బి వి. రావు, పబ్బ రవీంద్రనాథ్ గుప్త, సూర్య రాజ్, చందర్ పోకల, పొట్లపల్లి శ్రీనివాస రావు, తమ్మెర లక్ష్మీ నరసింహారావు, డా. రాజేందర్ రెడ్డి, పి. సంపత్ రెడ్డి, కే. సి. జాన్ బన్నీ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్యాబినేట్ కార్యదర్శి ఎన్. రవీందర్, కోశాధికారి అల్లాడి ప్రభాకర్, అడ్మినిస్ట్రేటర్ చంద్రగిరి ప్రసాద్, చీఫ్ కోఆర్డినేటర్ కుర్రేముల యాదగిరి, గవర్నర్ లయిజన్ ఆఫిసర్ క్రిష్ణ జీవన్ బజాజ్ లకు అంతర్జాతీయ అధ్యక్షుని పిన్స్, సర్టిఫికెట్స్ ప్రదానం చేసారు.

# జనగామ పట్టణ పోపా ఎన్నికలు ఏకగ్రీవం

**జనగామ ఆగస్ట్ 22 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని కళ్లెం రోడ్ మార్కండేయ దేవాలయంలో పట్టణం లోని ఉన్న పోపా సభ్యులు అందరు కలసి పోపా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవ తీర్మానపత్రాన్ని పోపా ఎన్నికల కమిషనర్ యెలగందుల చంద్రరుషి, పోపా సలహాదారుల సంఘము చైర్మన్ సుదీరంజన్, యెలగందుల భిక్షపతి, కందుల సత్తయ్యకి అందించారు. వాటిని ఆమోదించి అధికారికంగా ప్రకటించారు. పోపా గౌరవ అధ్యక్షులుగా గుమ్మడివెల్లి సత్యనారాయణ, జనగామ పట్టణ పోపా అధ్యక్షులుగా దోర్నాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా కాముని శ్రీనివాస్, దోర్నాల అశోక్, ఏల జనార్దన్, ప్రధాన కార్యదర్శిగా ఎక్కలదేవి సింహాద్రి, సహాయ కార్యదర్శులుగా మద్రాస్ ఎల్లయ్య, నల్ల చిన్న ఆంజనేయులు, జనగామ పట్టణ పోపా



అధికార ప్రతినిధిగా, జాయింట్ సెక్రటరీగా పిట్టల సతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వేముల మల్లేశ్, మచ్చ బాలనర్సయ్య, మంగళంపల్లి జనార్దన్, మంచికట్ల రాజేష్ పాల్గొన్నారు.

# వచ్చేస్తున్నాయ్ వందేభారత్ రైళ్లు

### అధునాతన సాంకేతికతతో సిద్ధమైన 75 రైళ్లు
### భద్రతా తనిఖీలు పూర్తి
### మొదట హైదరాబాద్ నుంచి ముంబై, విశాఖ మార్గాల్లో అందుబాటులోకి..
### గంటకు 160 కిలోమీటర్ల వేగంతో పరుగులు

**హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతేడాది ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన వందేభారత్ రైళ్లు త్వరలో పట్టాలెక్కనున్నాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేశీయంగా రూపొందించిన వందేభారత్ రైళ్లకు



ఇటీవల భద్రతా తనిఖీలను నిర్వహించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 75 రైళ్లను ప్రవేశపెట్టనున్నారు. దక్షిణమధ్య రైల్వేలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే మార్గాల్లో ఇవి అందుబాటులోకి రానున్నాయి. మొదట హైదరాబాద్ నుంచి ముంబై, సికింద్రాబాద్ నుంచి విశాఖపట్టణం మార్గాల్లో వందేభారత్ రైళ్లను నడిపే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అనంతరం దశలవారీగా సికింద్రాబాద్%--%షిరిడీ, సికింద్రాబాద్%--%బెంగళూరు మార్గాల్లో ఇవి అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం ఎక్స్ప్రెస్ రైళ్లు గంటకు 80 కిలోమీటర్ల గరిష్ట వేగంతో నడుస్తుండగా వందేభారత్ రైళ్లు 160 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీయనున్నాయి. ప్రస్తుతం ఢిల్లీ%--%వారణాసి మధ్య నడుస్తున్న వందేభారత్ రైలు 145 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోంది. కాగా, కొత్తగా రానున్న రైళ్ల వేగాన్ని మరో 15 కిలోమీటర్లు అదనంగా పెంచారు. దీంతో రద్దీ మార్గాల్లో ప్రయాణ సమయం భారీగా తగ్గనుంది.

**పడిగాపులకు ఫుల్‌స్టాప్**

హైదరాబాద్ నుంచి విశాఖ, ముంబై, బెంగళూరు, షిరిడీకి ప్రయాణికుల రద్దీ అత్యధికంగా ఉంటుంది. కనీసం మూడు నెలల ముందే రిజర్వేషన్‌లు బుక్ చేసుకోవలసి వస్తుంది. సాఫ్ట్‌వేర్ నిపుణులు, వ్యాపారవర్గాల డిమాండ్ ఎక్కువ. ఈ రూట్లలో వందేభారత్ రైళ్లు అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా రైళ్ల కోసం పడిగాపులు కాసే బాధ తప్పుతుంది.


**వందేభారత్ ప్రత్యేకతలివే..**

- గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి.
- ఈ రైళ్లలో ఎమర్జెన్సీ లైటింగ్ వ్యవస్థ ఉంటుంది. ప్రతి కోచ్‌కు 4 లైట్లు ఉంటాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినా ఇబ్బంది లేకుండా ఈ లైట్లు ఉపయోగపడతాయి.
- కోచ్‌లకు బయటవైపు నుంచి 4 కెమెరాలు ఉంటాయి. వెనుక వైపు నుంచి మరొకటి ఉంటుంది. ప్రతి కోచ్‌కు 4 అత్యవసర ద్వారాలు ఉంటాయి. కోచ్‌లు పూర్తిగా ఏసీ సదుపాయం కలిగి ఉంటాయి. అత్యుత్తమ కోచ్ కంట్రోల్ వ్యవస్థ అందుబాటులో ఉంటుంది.
- ప్రతి కోచ్‌లో 32 ఇంచ్‌ల స్క్రీన్‌తో ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఉంటుంది. అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాటుచేసిన అగ్నిమాపక పరికరాలు కొద్దిపాటి పొగను కూడా వెంటనే పసిగట్టి ప్రయాణికులను అప్రమత్తం చేస్తాయి. వరదలను సైతం తట్టుకొనేవిధంగా వీటిని రూపొందించారు. ఎదురెదురుగా వచ్చే రైళ్లు ఢీకొనకుండా అరికట్టే కవచ్ వ్యవస్థతో ఈ రైళ్లను అనుసంధానం చేశారు. ఈ రైళ్లలో అంధుల కోసం ప్రత్యేక సీట్లు ఉంటాయి.

### సెకండ్ వీక్‌లో మరింత పెరిగిన

# కార్తికేయ 2 కలెక్షన్స్

హీరో నిఖిల్ సిద్దార్థ్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం కార్తికేయ 2.



చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ మూవీలో అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా నటించింది. ఆగస్టు 13న రిలీజైన ఈ చిత్రం టాలీవుడ్‌లో, బాలీవుడ్‌లో ఓ రేంజ్‌లో దూసుకుపోతోంది. రోజులు గడిచేకొద్దీ వసూళ్లు తగ్గుతాయి. కానీ ఈ సినిమా మాత్రం ఏరోజుకారోజు అధిక వసూళ్లు సాధిస్తూ రికార్డులు సృష్టిస్తోంది. తాజాగా ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.75.33 కోట్లు రాబట్టింది. ఈ సినిమా దూకుడు చూస్తుంటే త్వరలోనే వంద కోట్ల క్లబ్‌లో చేరేట్లు కనిపిస్తోంది.

# తగ్గేదే లే అంటూ సందడి

భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమెరికాలో జరిగిన 'ఇండియా డే పరేడ్ న్యూయార్క్ 2022' వేడుకలకు ఈ ఏడాది గ్రాండ్ మార్షల్ హోదాలో అల్లు అర్జున్ ప్రాతినిధ్యం వహించారు. ఈ సందర్భంగా న్యూయార్క్ మేయర్ ఎడిక్ ఆడమ్స్ అల్లు అర్జున్‌ను సన్మా నించారు. 'పుష్ప'లోని 'తగ్గేదే లే' సిగ్నేచర్ మూమెంట్‌తో సందడి చేశారు అల్లు అర్జున్. ఈ వేడుకలో అల్లు అర్జున్ భార్య స్నేహా పాల్గొన్నారు.



**పుష్పరాజ్ రూల్ స్టార్ట్**

అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన 'పుష్ప: ది రైజ్' మంచి హిట్ అయింది. ఈ చిత్రానికి కొనసాగింపుగా 'పుష్ప: ది రూల్'ఆరంభమైంది. తొలి షాట్‌కి మారిశెట్టి ప్రసాద్ కెమెరా స్విచ్చాన్ చేయగా, శ్రీమాన్ క్లాప్ కొట్టారు. తోట శ్రీనివాస్ గౌరవ దర్శకత్వం వహించారు. వీరు ముగ్గురూ సుకుమార్ అసోసియేట్ డైరెక్టర్లు కావడం విశేషం. రష్మికా మందన్నా ఇందులోనూ నటిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్‌పై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ఆరంభం కానుంది.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com